ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా, నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 126 గురువారం 23 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 126 Thursday 23 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## సమ్మె పరిష్కారం కాదు..
# విధుల్లో చేరండి

- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి
- ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేశామని వెల్లడి
- నాలుగు వారాల్లో కమిటీ నివేదిక సమర్పిస్తుందని మంత్రి పొన్నం హామీ
- 32 డిమాండ్లలో 29 సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టీకరణ
- సమ్మె వల్ల సామాన్య ప్రజలు, మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడతారని ఆవేదన



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 22 :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఉద్యోగులు తలపెట్టిన సమ్మెను విరమించుకోవాలని, ప్రజా సంస్థను కాపాడుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమ్మె ఏ సమస్యకూ పరిష్కారం కాదని, ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ పరిశీలన చేస్తోందని, నాలుగు వారాల్లో నివేదిక వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. సంస్థను, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ఉద్యోగులు, - మిగతా 2 లో

## తెలంగాణలో ఆర్టీసీ సమ్మె..
## డిపోలకే పరిమితమైన బస్సులు



- ప్రయాణికులకు తిప్పలు
- తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె
- ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో సమ్మె నిర్ణయం
- ఎన్నికల హామీలు అమలు చేయాలని కార్మికుల డిమాండ్
- ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 22 :** తెలంగాణ వ్యాప్తంగా టీజీఎస్ ఆర్టీసీ బస్సులు అర్ధరాత్రి నుంచి నిలిచిపోయాయి. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చింది. ప్రభుత్వంతో మంగళవారం జరిపిన చర్చలు విఫలం కావడంతో ముందుగా ప్రకటించినట్లుగానే కార్మికులు సమ్మె బాట పట్టారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిపోలలో - మిగతా 2 లో




## బీజేపీ - బీఆర్ఎస్ మధ్య
## రహస్య ఒప్పందం

- మహేశ్ కుమార్ గౌడ్
- కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు సాంకేతికపరమైన అంశాలకే పరిమితమన్న మహేశ్ గౌడ్
- కాళేశ్వరంలో భారీ అవినీతి జరిగిందన్నది జగమెరిగిన సత్యమని వ్యాఖ్య
- బాధ్యులైన వారు ఎప్పటికైనా శిక్ష అనుభవించాల్సిందేనన్న పీసీసీ అధ్యక్షుడు

## భారత్‌ను తాకితే
# ‘డాట్ డాట్ డాట్‘..

- భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్!
- పహల్గాం ఉగ్రదాడికి ఏడాది
- జర్మనీ నుంచి పాక్‌కు హెచ్చరికలు జారీ చేసిన రాజ్‌నాథ్
- భారత్ సైనిక శక్తి మరింత పెరిగిందని వ్యాఖ్య
- ‘భారత్ తనంతట తానుగా ఎవరిపైనా దాడి చేయదు




**వార్త సంధ్య, ఢిల్లీ, ఏప్రిల్ 22 :** పహల్గాం ఉగ్రదాడి జరిగి నేటికి సరిగ్గా ఏడాది. పహల్గాం సమీపంలోని బైసరణ్ వ్యాలీలో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జర్మనీ పర్యటనలో ఉన్నప్పటికీ, అక్కడి నుంచే పాకిస్థాన్‌కు అత్యంత శక్తిమంతమైన హెచ్చరికలు జారీ చేశారు. “భారత్ తనంతట తానుగా ఎవరిపైనా దాడి చేయదు. కానీ మా పొరుగున ఒకే ఒక దేశం ఎప్పుడూ సమస్యలు సృష్టిస్తుంది. ఆ దేశం భారత్‌ను ప్రమాదంలో పడేయాలని చూస్తే... మన ప్రతిస్పందన ‘డాట్, డాట్, డాట్‘ స్థాయిలో ఉంటుంది“ అంటూ పాక్ పేరు ఎత్తకుండానే రాజ్‌నాథ్ గట్టిగా హెచ్చరించారు.పహల్గాం దాడికి ప్రతీకారంగా గతేడాది మే నెలలో భారత సైన్యం చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్‘ గురించి ఆయన ప్రస్తావించారు. ఆ ఆపరేషన్‌లో భాగంగా పాక్ భూభాగంలోని 9 ఉగ్రవాద శిబిరాలను, 11 వైమానిక స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఇప్పుడు మన సైనిక శక్తి మరింత పెరిగిందని స్పష్టం చేశారు.ఇటీవల పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ‘కోల్‌కతాపై దాడి చేస్తాం‘ - మిగతా 2 లో

## అంగారకుడిపై
# జీవం ఆనవాళ్లు!



- కీలక ఆధారాలు గుర్తించిన క్యూరియాసిటీ రోవర్
- అంగారకుడిపై జీవానికి మూలమైన సేంద్రియ అణువులను గుర్తించిన నాసా క్యూరియాసిటీ రోవర్
- ఎండిపోయిన సరస్సులో ఏడు రకాల రసాయనాల గుర్తింపు, వీటిలో ఐదు కొత్తవి
- 350 కోట్ల ఏళ్ల కిందటి సేంద్రియ పదార్థాలు చెక్కుచెదరలేదని శాస్త్రవేత్తల అంచనా
- భవిష్యత్ రోసలిండ్ ఫ్రాంక్లిన్ రోవర్ మిషన్‌పై పెరిగిన అంచనాలు

**వార్త సంధ్య, ఢిల్లీ, ఏప్రిల్ 22 :** అంగారక గ్రహంపై జీవం ఉనికి గురించి దశాబ్దాలుగా సాగుతున్న అన్వేషణలో నాసాకు చెందిన క్యూరియాసిటీ రోవర్ మరో కీలక ముందడుగు వేసింది. అరుణ గ్రహం ఉపరితలంపై జరిపిన సరికొత్త రసాయన ప్రయోగంలో జీవానికి మూలమైన సేంద్రియ అణువులను గుర్తించింది. భూమి మీద జీవానికి ప్రాథమిక నిర్మాణ ఇటుకలుగా పరిగణించే - మిగతా 2 లో




## పహల్గామ్ ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలిచివేసింది

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది
- ఎక్స్ వేదికగా నివాళు లర్పించిన ప్రధాని మోదీ
- ప్రాణాలు కోల్పోయిన అమాయకులను ఎప్పటికీ మరిచిపోలేమన్న మోదీ




## పిఠాపురం వివాదంపై సీఎం చంద్రబాబు సీరియస్

- వర్మ తీరుపై అసంతృప్తి!
- పిఠాపురంలో టీడీపీ, జనసేన నేతల మధ్య ప్రోటోకాల్ వివాదం
- టీడీపీ నేత వర్మ తీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి
- టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లాకు ఫోన్ చేసి కీలక ఆదేశాలు
- బహిరంగ గొడవలు సరికాదని, క్రమశిక్షణ ముఖ్యమని హితవు
- వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు రంగంలోకి దిగిన అధిష్ఠానం

## సింగపూర్ హోం మంత్రితో
# ఏపీ మంత్రుల భేటీ

- కీలక అంశాలపై చర్చ
- రెండో రోజు కొనసాగుతున్న ఏపీ మంత్రుల సింగపూర్ పర్యటన
- సింగపూర్ హోం మంత్రి షణ్ముగంతో మంత్రుల భేటీ
- పోలీసు వ్యవస్థ పనితీరును అడిగి తెలుసుకున్న మంత్రులు
- మహిళల రక్షణ కోసం సింగపూర్ ఉపయోగిస్తున్న టెక్నాలజీ ఆధారిత నిఘా వ్యవస్థపై హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక ఆసక్తి
- ఏపీలో కూడా ఇటువంటి అధునాతన వ్యవస్థలను ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలన



**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 22 :** ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం సింగపూర్ పర్యటన రెండో రోజు అత్యంత కీలకమైన భేటీలతో కొనసాగుతోంది. రాష్ట్ర మంత్రులు నారాయణ, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్‌లు, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్ సింగపూర్ హోం మంత్రి కె.షణ్ముగంతో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు.సింగపూర్‌లో నేరాల శాతం తక్కువగా ఉండటానికి కారణమైన కఠిన చట్టాలు, పోలీసు వ్యవస్థ పనితీరును మంత్రులు అడిగి తెలుసుకున్నారు. మహిళల రక్షణ కోసం సింగపూర్ ఉపయోగిస్తున్న టెక్నాలజీ ఆధారిత నిఘా వ్యవస్థపై హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక ఆసక్తిని కనపరిచారు. ఏపీలో కూడా ఇటువంటి అధునాతన వ్యవస్థలను ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలించారు. మరోవైపు, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ లో మంత్రులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా పట్టణాల రూపకల్పన, భూమి వినియోగంలో పారదర్శకత, ‘నేషన్ ఫస్ట్’ సిద్ధాంతంతో పాలనలో బాధ్యతాయుతంగా ఎలా - మిగతా 2 లో

## మాజీ ముఖ్యమంత్రి
## నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత




- అనారోగ్య, వృద్ధాప్య సమస్యలతో నాదెండ్ల కన్నుమూత
- హైదరాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రిలో కన్నుమూత
- నేడు సాయంత్రం 4గంటలకు పంజాగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు
- 1984లో నెల రోజుల పాటు సీఎంగా ఉన్న నాదెండ్ల
- నాదెండ్ల వయసు 90 సంవత్సరాలు

RNI TGTEL/25/A5065

# సంపాదకీయం

## నన్ను మరువని నేస్తం

ఎనభైల తొలి రోజులనుంచి నేను కవితలు రాస్తూనే ఉన్నా వాటిలో పత్రికలకు పంపించినవి దాదాపు లేవనే చెప్పాలి. రాసినవి మిత్రులతో పంచుకోవటంతోనే సరిపెట్టేవాడిని. ఇస్మాయిల్ గారు పుస్తకం వేసుకోమని చెప్పిన కొన్ని సంవత్సరాల తరువాత, 1993లో ఆ ప్రయత్నం మొదలుపెట్టాను. అప్పటికి నా వయసు 29 కావటంతో, రాసిన ఎన్నో కవితలలోనుంచి 29 మాత్రమే ఎంచి, టైపుసెట్టింగ్ చేయించాను. అధికార భాషా సంఘం సభ్యునిగా ఇస్మాయిల్ ఒక సమావేశానికి వచ్చిన సందర్భంలో దిల్-కుష్ గెస్టుహౌసుకి వెళ్ళి కలిసినప్పుడు, నన్ను చూడగానే, తెల్ల కాగితాల మీద తన అందమైన దస్తూరితో రాసిన ముందుమాటను అందించారు. అది చదివినప్పుడు ఎంతో ఆనందం కలిగింది. ఆయన సలహా మేరకు శీలా వీర్రాజు గారిని అడిగితే ఆదరంతో ముఖచిత్రం వేసి ఇచ్చారు. ఇస్మాయిల్ కవిత్వ సంపుటి 'చిలకలు వాలిన చెట్టు' మీద అభిమానంతో నేనూ ఈ పుస్తకాన్ని క్రౌన్ సైజులో తెచ్చినా, స్టాండర్డ్ సైజయిన 1/8 డెమ్మీలో తీసుకువస్తేనే బాగుండేదని ఇప్పుడు అనిపిస్తుంది. అర్భకంగా కనిపించే ఆ పుస్తకం అద్భుతాలు చేస్తుందనే ఆశలేవీ లేకపోవటంతో, మొదటి ప్రతి అందుకున్నప్పుడు మదిలో కోటి వీణలు మ్రోగటం లాంటివేమీ జరగలేదు. ముఖచిత్రం తడి వాసన మాత్రం గుర్తుంది. ఒకసారి పుస్తకం వచ్చాక ఆవిష్కరణ సభను ఏర్పాటు చేసే పనిని చిరకాల కవిమిత్రుడు శిఖామణి తన భుజాల మీద వేసుకున్నాడు. నాకెవరూ పెద్దగా పరిచయం లేకపోవడంతో, తనే పూనుకొని నారాయణరెడ్డిగారిని ఆవిష్కర్తగా, చేరాగారిని అధ్యక్షునిగా, శివారెడ్డిగారిని వక్తగా ఒప్పించాడు. నా కోరిక మేరకు అంపశయ్య నవీన్ గారు మరొక వక్తగా పాల్గొన్నారు. ఆవిష్కరణ రోజు ఏర్పాట్లలో సహకరించిన నా సోదరులు వక్తల ముందు ఉంచే గ్లాస్‌లలో కొబ్బరి నీళ్లు నింపారు. శివారెడ్డి తన ప్రసంగంలో, మామూలు నీళ్ళనుకొని తాగితే అవి కొబ్బరి నీళ్ళని, అలాగే మామూలు కవిత్వమనుకొని పుస్తకం తెరిస్తే అద్భుతమైన కవిత్వం కనిపించిందని చమత్కరించారు. అయితే ఆ తరువాత తన మెప్పుదలను కొంతవరకు ట్రిమ్ చేశారనుకోండి. అంతేకాకుండా, ముందుమాటలో ఇస్మాయిల్ గారు సమకాలీన కవిత్వం గురించి చేసిన వ్యాఖ్యల మీద తీవ్రమైన విమర్శ చేసి, నా కవిత్వం తనలో కలిగించని కాకను తన మాటలతో సభలో కలిగించగలిగారు. చేరాగారి అధ్యక్షోపన్యాసమే తరువాత చేరాతల్లో రెండు వారాలపాటు సమీక్షగా వచ్చింది. అరుదైన కవిగా తను పేర్కొన్న నాకు, ఆయనిచ్చిన అరుదైన కానుక అది. సమీక్షలతోపాటు, ఆరుద్ర, ఆర్.ఎస్.సుదర్శనం, మో, ఎన్.గోపి, జయప్రభ వంటి వారు రాసిన ఉత్తరాలు ఉత్సాహం నింపాయి. హైదరాబాదులో ఎంతోమంది కవి మిత్రుల విలువైన పరిచయం లభించింది. ముకుంద రామారావు, వి.ఆర్. విద్యార్థి వంటి ఆత్మీయులు ఏర్పడ్డారు. అప్పట్లో కె.సదాశివరావుగారు కవుల పోర్ట్రయిట్ ఫోటోలు తీసి, వాటిలో రెండిటిని లామినేట్ చేసి గిఫ్టుగా ఇచ్చే ఒక ప్రాజెక్టులో నా ఫోటో కూడా తీసారంటే దానికి కారణం ఈ పుస్తకమే. ఐదు సంవత్సరాల తరువాత అమెరికా ప్రయాణానికి ఆకాశంలో పైకి లేచేవరకు అప్పటి హైదరాబాద్ మిత్రుల స్నేహపరిమళం నన్ను చుట్టుకునే ఉంది. గత నవంబర్లో ఇండియా వచ్చినప్పుడు శివారెడ్డిగారిని కలవడానికి వెళితే, రవిశంకర్ పేరు విన్న వారి శ్రీమతికుండీలో మర్రిచెట్టు కవేనా అని అడిగి నన్ను ఆశ్చర్యపరిచారు. చివరి పుస్తకం వీలునామా అవదేమోగాని, మొదటి పుస్తకం చిరునామా కావటం సాధ్యమే. ఏ కవికైనా అది గొప్ప అదృష్టం. నేను మరిచిపోయినా నన్ను మరువని తొలినాళ్ళ నేస్తం, కవితా సోపానంలో నేను ఏ మెట్టు మీద ఉన్నా, ఆదరంతో నా వైపు చూస్తూ ప్రోత్సహించే తొలిమెట్టు నా 'కుండీలో మర్రిచెట్టు'.

## మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత



**మొదటిపేజీ తరువాయి -** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూశారు. అనారోగ్య కారణాలు, వృద్ధాప్య సమస్యలతో హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో గత నెల రోజులుగా చికిత్స పొందుతున్న నాదెండ్ల... కాసేపటి క్రితం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 90 సంవత్సరాలు. నాదెండ్ల భాస్కరరావు కుమారుడే ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్. ఆయన అంత్యక్రియ లను పంజాగుట్ట శ్మశానవాటికలో నేడు సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. నాదెండ్ల మృతి పట్ల ఇరు తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1935 జూన్ 23న గుంటూరు జిల్లాలో నాదెండ్ల భాస్కరరావు జన్మించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన... 1978లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1982లో ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన సమయంలో ఆ పార్టీలో చేరారు. 1984లో చికిత్స కోసం ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అమెరికా వెళ్లిన సమయంలో... కొంత మంది ఎమ్మెల్యేల మద్దతులో నాదెండ్ల సీఎం అయ్యారు. నెల రోజుల పాటు సీఎంగా ఉన్న నాదెండ్ల... ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1989లో తెనాలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. 1994 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. 1998లో ఖమ్మం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. మర్రి చెన్నారెడ్డి, అంజయ్య, ఎన్టీఆర్ హయాంలో నాదెండ్ల మంత్రిగా బాధ్యతలను నిర్వర్తించారు.

## పిఠాపురం వివాదంపై సీఎం చంద్రబాబు సీరియస్



**మొదటిపేజీ తరువాయి -** కాకినాడ జిల్లా పిఠాపురంలో మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన నేతల మధ్య చెలరేగిన ప్రోటోకాల్ వివాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఫ్లెక్సీలో తన ఫొటో లేదన్న కారణంతో మొదలైన ఈ గొడవ, తోపులాట వరకు దారితీయడంపై ఆయన సీరియస్‌గా స్పందించారు. ఇలాంటి ఘటనలు కూటమికి నష్టం కలిగిస్తాయని, పునరావృతం కాకుండా చూడాలని పార్టీ నేతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే... మంగళవారం పిఠాపురంలో జరిగిన 'పాడా' (పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ) సమావేశం సందర్భంగా ఈ వివాదం రాజుకుంది. కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటో లేకపోవడంపై టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో జనసేన నేత పెండెం దొరబాబు కలుగజేసుకోవడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం మొదలై, తోపులాటకు దారితీసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కూటమి శ్రేణుల్లో ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం తన దృష్టికి రావడంతో సీఎం చంద్రబాబు వెంటనే స్పందించినట్లు సమాచారం. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఫోన్ చేసి, పిఠాపురం ఘటనపై ఆరా తీశారు. ముఖ్యంగా టీడీపీ నేత వర్మ ప్రవర్తించిన తీరును ఆయన తప్పుబట్టినట్టు తెలిసింది. ఫొటోలు, ప్రోటోకాల్ వంటి చిన్న విషయాల కోసం బహిరంగంగా ఘర్షణలకు దిగడం సరికాదని హితవు పలికినట్టు సమాచారం. ఏవైనా సమస్యలు, పొరపాట్లు ఉంటే వాటిని పార్టీ అధిష్ఠానం లేదా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకురావాలని, అంతేకానీ వీధుల్లో గొడవపడటం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో పార్టీల మధ్య అంతర్గత క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని చంద్రబాబు నొక్కిచెప్పినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ఎస్వీఎస్ఎన్ వర్మకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని పల్లా శ్రీనివాసరావును ఆయన ఆదేశించారు. మరోవైపు ఈ ఘటన తర్వాత సోషల్ మీడియాలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య మాటల యుద్ధం మొదలైంది. దీంతో వివాదం మరింత ముదరకముందే దానికి ఫుల్‌స్టాప్ పెట్టాలనే ఉద్దేశంతో అధిష్ఠానం రంగంలోకి దిగినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## పహల్గామ్ ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలిచివేసింది



**మొదటిపేజీ తరువాయి -** పహల్గామ్ ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలిచివేసిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ విషాదాన్ని, అలాగే ప్రాణాలు కోల్పోయిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి జరిగి నేటికి ఏడాది అయింది. ఈ నేపథ్యంలో దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆయన నివాళులర్పించారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. గత సంవత్సరం ఇదే రోజున పహల్గామ్‌లో దారుణమైన ఉగ్రదాడి జరిగిందని, అమాయకులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. వారిని స్మరించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో తమ వారిని కోల్పోయిన కుటుంబాలకు, బంధువులకు ప్రధాని సానుభూతి వ్యక్తం చేశారు. దుఃఖంలో, సంకల్పంలో దేశం మొత్తం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. భారత్ ఉగ్రవాదానికి ఎప్పటికీ తలవంచదని స్పష్టం చేశారు. ఉగ్రవాదుల కుట్రలు ఎన్నటికీ సఫలం కావని పేర్కొన్నారు. కాగా, గత సంవత్సరం ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. హిందువులను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.

## సింగపూర్ హోం మంత్రితో ఏపీ మంత్రుల భేటీ

**మొదటిపేజీ తరువాయి -** వ్యవహరించాలనే అంశాలపై నిపుణులు ప్రజెంటేషన్ ఇచ్చారు. నిన్న ప్రారంభమైన మంత్రుల సింగపూర్ పర్యటన... ఏడు రోజుల పాటు కొనసాగనుంది.

## భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'..

**మొదటిపేజీ తరువాయి -** అంటూ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కూడా రాజ్‌నాథ్ స్పందిస్తూ, భారత్ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే తగిన బుద్ధి చెబుతామని పరోక్షంగా సమాధానమిచ్చారు.

## బీజేపీ - బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం




**మొదటిపేజీ తరువాయి -** కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు తాత్కాలికంగా స్టే విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ తీర్పు కేవలం సాంకేతికపరమైన అంశాలకే పరిమితమని, అవినీతి జరగలేదని కోర్టు ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు. కోర్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను కానీ, దాని విచారణను కానీ తప్పుబట్టలేదని... కేవలం నివేదిక రూపకల్పనలో అనుసరించిన విధానాన్ని మాత్రమే ప్రశ్నించిందని ఆయన వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందన్నది జగమెరిగిన సత్యమని, బాధ్యులైన వారు ఎప్పటికైనా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. గతంలో ప్రధాని మోదీ, అమిత్ షా వంటి నేతలు కాళేశ్వరంను 'ఏటీఎం'తో పోల్చారని గుర్తు చేస్తూ... కాళేశ్వరం అంశంపై ఇప్పుడు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు సీబీఐ విచారణ ఎందుకు చేయించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందం వల్లే ఈ కుంభకోణంపై కేంద్రం మౌనంగా ఉందని ఆయన ఆరోపించారు.

## అంగారకుడిపై జీవం ఆనవాళ్లు!



**మొదటిపేజీ తరువాయి -** ఈ రసాయనాల గుర్తింపు, మార్స్ అధ్యయనంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. క్యూరియాసిటీ రోవర్ అంగారకుడి భూమధ్యరేఖకు సమీపంలో ఒకప్పుడు సరస్సుగా ఉండి ఎండిపోయిన ప్రాంతంలో ఈ పరిశోధన జరిపింది. ఇక్కడ ఏడు వేర్వేరు సేంద్రియ సమ్మేళనాలను రోవర్ గుర్తించగా, వాటిలో ఐదింటిని మార్స్‌పై కనుగొనడం ఇదే తొలిసారి. ఈ సేంద్రియ పదార్థాలు పురాతన జీవుల నుంచి వచ్చాయా? ఉల్కల ద్వారా గ్రహానికి చేరాయా? లేక భౌగోళిక ప్రక్రియల వల్ల ఏర్పడ్డాయా? అన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, ఒకవేళ అంగారకుడిపై జీవం ఉండి ఉంటే, దానికి సంబంధించిన రసాయన ఆనవాళ్లు ఇప్పటికీ భద్రంగా ఉండే అవకాశం ఉందని ఈ ఆవిష్కరణ సూచిస్తోంది. ఈ ప్రయోగానికి నేతృత్వం వహించిన ఫ్లోరిడా యూనివర్సిటీ ఆస్ట్రోజియాలజిస్ట్ ప్రొఫెసర్ అమీ విలియమ్స్ మాట్లాడుతూ.. "మేము 350 కోట్ల సంవత్సరాల క్రితం అంగారకుడిపై భద్రపరచబడిన సేంద్రియ పదార్థాలను చూస్తున్నామని భావిస్తున్నాం. అయితే ఇది జీవానికి సంబంధించినదేనా? అన్నది ప్రస్తుత సమాచారంతో చెప్పలేం" అని వివరించారు. కొన్ని వందల కోట్ల ఏళ్ల కిందట మార్స్‌పై జీవం వృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉండేదని, కానీ నేడు తీవ్రమైన రేడియేషన్, అతి శీతల పరిస్థితులు ఉన్నాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. "ఇంతటి కఠినమైన రేడియేషన్ వాతావరణంలో సేంద్రియ పదార్థాలు మనుగడ సాగించడం నిజంగా ఆశ్చర్యకరం" అని అమీ విలియమ్స్ తెలిపారు. గుర్తించిన సమ్మేళనాల్లో డీఎన్ఏ నిర్మాణంలో పాలుపంచుకునే నైట్రోజన్ సమ్మేళనం వంటి నిర్మాణం ఒకటి ఉన్నప్పటికీ, అవి కేవలం "ఇటుకలు మాత్రమే, ఇల్లు కాదు" అని ఆమె స్పష్టం చేశారు. ఈ ఆవిష్కరణలతో 2028లో ప్రయోగించనున్న యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన రోసలిండ్ ఫ్రాంక్లిన్ రోవర్‌పై అంచనాలు పెరిగాయి. ఈ రోవర్ ఉపరితలం కింద రెండు మీటర్ల లోతు వరకు డ్రిల్ చేసి, రేడియేషన్ నుంచి మరింత సురక్షితంగా ఉన్న నమూనాలను విశ్లేషించగలదు.

## సమ్మె పరిష్కారం కాదు.. విధుల్లో చేరండి



**మొదటిపేజీ తరువాయి -** వారి కుటుంబసభ్యులు సమ్మెను విరమించుకోవాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నలుగురు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామని, ఇది కాలయాపన చేసే వ్యూహం కాదని స్పష్టం చేశారు. ఉద్యోగులు లేవనెత్తిన 32 డిమాండ్లలో 29 అంశాలపై ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని, వాటిని వెంటనే పరిష్కరించవచ్చని తెలిపారు. మిగిలిన ఆర్టీసీ విలీనం, యూనియన్ల గుర్తింపు వంటి అంశాలు సాంకేతిక పరమైనవని, వీటిపై లోతైన పరిశీలన అవసరమని, ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. ఆర్టీసీ విలీనం ఆలస్యమైనప్పటికీ, ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 2017 పీఆర్సీతో పాటు బకాయిపడ్డ డీఏలను, 2013 నాటి బాండ్లను సైతం పరిష్కరించినట్లు తెలిపారు. రూ.1,205 కోట్లుగా ఉన్న పీఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు, రూ.690 కోట్లుగా ఉన్న సీసీఎస్ బకాయిలను రూ.300 కోట్లకు తగ్గించామన్నారు. పీఎఫ్, సీసీఎస్ కోసం ప్రతినెలా రూ.75 కోట్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు. పని భారం తగ్గించేందుకు త్వరలోనే 4,538 మంది ఉద్యోగుల నియామకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 1,134 కారుణ్య నియామకాలు చేపట్టామని, గతంలో తొలగించిన 250 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ ప్రస్తుతం కోలుకుంటోందని, ఈ దశలో సమ్మె చేయడం సంస్థకు, ప్రజలకు నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీపై ఆధారపడి ఉన్నారని, వీరిలో 45 లక్షల మంది మహిళలేనని గుర్తుచేశారు. పేద ప్రజలు ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను భరించలేరని, కాబట్టి ప్రజా రవాణాకు ఆటంకం కలిగించకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని, వారికి అండగా ఉంటుందని భరోసా ఇస్తూ, ప్రజలకు అసౌకర్యం కలగకుండా వెంటనే విధుల్లో చేరాలని కోరారు.

## హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పీసీ ఘోష్ కమిషన్ ను హైకోర్టు తప్పుబట్టలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**మేడిగడ్డ సహా మూడు బ్యారేజీలలో లోపాలు ఉన్నాయని కమిషన్ స్పష్టంగా చెప్పిందని వ్యాఖ్య**

**కమిషన్ నియామకాన్ని కోర్టు సమర్థించిందన్న మంత్రి**



కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న కేసీఆర్, హరీశ్ రావు, కొందరు అధికారులపై తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో, హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ తీర్పును బీఆర్ఎస్ నేతలు క్లీన్ చిట్‌గా భావించడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు ఎక్కడా పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును తప్పుబట్టలేదని, దాని నియామకాన్ని పూర్తిగా సమర్థించిందని మంత్రి గుర్తు చేశారు. మేడిగడ్డ సహా మూడు బ్యారేజీలలో లోపాలు ఉన్నాయని కమిషన్ స్పష్టంగా చెప్పిందని, ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయన్న వాస్తవంలో మార్పు లేదని తెలిపారు. హైకోర్టు తీర్పుపై రేపు జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపిన తర్వాత ప్రభుత్వం తన తదుపరి అడుగులను ప్రకటిస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## తెలంగాణలో ఆర్టీసీ సమ్మె.. డిపోలకే పరిమితమైన బస్సులు



**మొదటిపేజీ తరువాయి -** బస్సులు బయటకు రాకుండా నిలిచిపోయాయి. ఫలితంగా ఇవాళ ఉదయం నుంచే కార్యాలయాలకు, పాఠశాలలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులతో పాటు ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన 32 హామీలను తక్షణమే అమలు చేయాలని కార్మికులు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. హామీలు నెరవేర్చే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని డిపోల వద్ద కార్మికులు బైఠాయించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్‌ను కూడా బలంగా వినిపిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఖమ్మం, సంగారెడ్డి, మెదక్ సహా అన్ని జిల్లాల్లోనూ సమ్మె ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఆదిలాబాద్ రీజియన్‌లో 641 బస్సులు ఆగిపోగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పది డిపోలకు చెందిన 850 బస్సులు నిలిచిపోయాయి. వేలాది మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. బస్టాండ్‌ల వద్ద ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. పరిస్థితిని గమనించిన అధికారులు, ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్నిచోట్ల అద్దె బస్సులను నడిపేందుకు కసరత్తు చేస్తున్నారు. అయితే, అవి ప్రయాణికుల రద్దీకి సరిపోకపోవడంతో చాలామంది ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



## తిరువూరు అన్న క్యాంటిన్ ను అకస్మిక తనికి చెసిన జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ ..



**తిరువూరు, ఏప్రిల్ 22(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** అన్నార్తులకు పట్టెడన్నం పెట్టి ఆకలి తీర్చి మార్గదర్శులకు అన్నదాతలుగా మారే అవకాశ ముందని ప్రతిఒక్కరూ వారి ఇళ్లలో జరిగే శుభకార్యాలు సందర్భంగా అన్నా క్యాంటీన్‌కు విరాళం అందించి మంచి మనసు చాటు కోవాలని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ పిలుపు నిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం కలెక్టర్ లక్ష్మీశ తిరువూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పేదలతో కలిసి భోజనం చేశారు. ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు పరిశుభ్రమైన, స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు చేసిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు తదితరాలను పరిశీలించారు. ఆహారాన్ని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడికి వచ్చిన వారితో మాట్లాడి అన్నా క్యాంటీన్‌పై అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి భువనేశ్వరి అన్నా క్యాంటీన్లకు రూ.76 లక్షలు విరాళమిచ్చి.. రాష్ట్రమంతా ఒకరోజు ఉచితంగా పేదలకు భోజనం అందించారని.. సీఎం దంపతులను స్ఫూర్తిగా తీసుకొని పీ4 కింద అన్నా క్యాంటీన్‌కు చేయూత నందించి ఆకలి లేని సమాజానికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. తమ పుట్టినరోజు, పెళ్లిరోజు, పిల్లల పుట్టినరోజు, తల్లిదండ్రుల పుట్టినరోజు ఇలా ఏ శుభ సందర్భాన్ని పురస్కరించుకొనైనా విరాళాలు అందించాలని కోరారు. అన్నదానం చేసినప్పుడు కలిగే సంతృప్తి వెలకట్టలేనిదని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక రోజుకు రూ. 29,800 ఒక అన్నా క్యాంటీన్‌కు ఉదయం అల్పహారానికి కర్చు రూ. 7,700, మధ్యాహ్న భోజనానికి రూ. 13,600, రాత్రి భోజనానికి రూ. 8,500 ఖర్చవుతుందని.. అంటే రోజుకు రూ. 29,800 ఖర్చవుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. మార్గదర్శులు ఒక రోజు లేదా ఒక వారం లేదా ఒక నెల లేదా వీలైనన్ని రోజులకు విరాళాలు అందించవచ్చన్నారు. లేదంటే అన్నా క్యాంటీన్ మొత్తాన్ని దత్తత తీసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 15 అన్నా క్యాంటీన్లు ఉన్నాయని.. వీటిపై నిరంతర పర్యవేక్షణతో పేదలకు సేవలందించడంలో రాజీపడకుండా చూస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం: 'రివర్స్ టూరిజం'

'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' కు జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్ పయనమైన 250 మంది అడవి బిడ్డలు

మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్న ఆదివాసీ బృందం

తారామతి బారదరి లో సాదర స్వాగతం పలకనున్న పర్యాటక శాఖ అధికారులు





**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 22 :** ఉట్నూరు, ఏప్రిల్ 22: రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో సరికొత్త ఒరవడికి నాంది పడింది. కేవలం నగరవాసులు ప్రకృతిని చూడటానికి పల్లెలకు వెళ్లడమే కాకుండా, అడవి బిడ్డలు సైతం ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వైభవాన్ని కళ్లారా చూడాలన్న సంకల్పంతో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'రివర్స్ టూరిజం'కు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం గోండు గూడెంలో బుధవారం నిర్వహించిన 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఆదివాసీలకు కొత్త అనుభవాలు ఇవ్వడం, నగర జీవన విధానం పరిచయం చేయడం, ఆత్మవిశ్వాసం పెంచడం, రెండు సంస్కృతుల మధ్య అవగాహన పెంచడం, సాంస్కృతిక మార్పిడి, అంతిమంగా ఆదివాసీల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు వివరించారు.

### ఆదివాసీలతో మమేకమైన మంత్రి



కార్యక్రమాన్ని ప్రారంభించడమే కాకుండా, మంత్రి జూపల్లి స్వయంగా ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రయాణ పొడవునా వారితో ముచ్చటిస్తూ పర్యటన లక్ష్యాన్ని వివరించారు. "బయటి ప్రపంచంతో అనుసంధానం కావడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నగరాల్లోని అభి వృద్ధిని చూసి చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలి. ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలి. అప్పుడే ఆదివాసీల జీవన ప్రమాణాల్లో మార్పులు వస్తాయి" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.





### నగర నాగరికతకు - సంస్కృతికి వారధి

ఆదివాసీల విశిష్ట సంస్కృతికి, నగర నాగరికతకు మధ్య ఈ కార్యక్రమం ఒక వారధిలా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. 5 ప్రత్యేక బస్సుల్లో బయలుదేరిన 250 మంది ఆదివాసీలు మధ్యాహ్నం హైదరాబాద్‌లోని తారామతి బారాదరికి చేరుకుంటారు. రెండు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో విమానాశ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, లుంబినీ పార్క్, శిల్పారామం వంటి ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ కాద్దే పాల్గొన్నారు. వీరితో పాటు డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆత్రం సుగుణ, కాంగ్రెస్ నాయకులు ఆత్రం సక్కు, సోయం బాపురావు, ఆడే గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్స్ పంపిణీ

ఏఐటీయూసీ కృషితో యూనిఫామ్స్ సాధన

పదేళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు మరో సౌకర్యం

అధికారులకు, కాంట్రాక్టర్లకు నాయకుల కృతజ్ఞతలు



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 22 (వార్తా సంధ్య) :** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని ఇల్లందు బంగ్లోస్, చిల్డ్రన్ పార్కు, హెడ్ ఆఫీస్, మెయిన్ హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు బుధవారం యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు కేడబ్ల్యు కృష్ణఫర్ మాట్లాడుతూ, సుమారు పదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఈ కార్మికులకు ప్రారంభం నుంచి యూనిఫామ్స్ సహా పలు సౌకర్యాలు లేకపోవడం బాధాకరమని తెలిపారు. సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన నిరంతర పోరాటాల ఫలితంగా గతంలో సీఎంపీఎఫ్, బ్యాంక్ ద్వారా జీతాలు వంటి సౌకర్యాలు సాధించుకున్నామని, ఇప్పుడు యూనిఫామ్స్ కూడా అందించగలిగామని పేర్కొన్నారు. ఈ యూనిఫామ్స్ అందించడంలో సహకరించిన కార్పొరేట్ ఫారెస్ట్ విభాగం అధికారులకు, కాంట్రాక్టర్లకు యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు ఏ. ప్రభాకర్ రెడ్డి, సూపర్వైజర్లు సందీప్, రాము, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వి.ఓ.ఎ లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ...



**తిరువూరు,ఏప్రిల్ 22(వార్త సంధ్య):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** తిరువూరు నియోజకవర్గ ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న నాలుగు మండలాలకు చెందిన గ్రామ సంఘ సహాయకులకు (వి.ఓ.ఎ)లకు తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అయన కార్యాలయంలో స్మార్ట్ ఫోన్లను పంపిణీ చెసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధానంలో వీ.వో.ఏ ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 28,500 మంది గ్రామ సంఘ సహాయకులకు రూ.15,000 విలువ గల స్మార్ట్ ఫోన్లు ఉచితంగా అందించడం ద్వారా వారి సేవలను మరింత సమర్థవంతంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అయన తెలిపారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ పరిధిలో పనిచేస్తున్న వీవోఏలు గ్రామాలలో సంక్షేమ పథకాల అమలు, డ్వాక్రా సంఘాల బలోపేతం, మహిళా సాధికారతలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, డిజిటల్ సదుపాయాల ద్వారా ఇప్పుడు వారు ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా ప్రజలకు అందించగలరని,తిరువూరు నియోజకవర్గంలో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ సంఘ సహాయకులు(వి.ఓ.ఎ)లకు సంబంధించిన ముఖ్యమైన విషయాలపై ఎమ్మెల్యే స్పందించారు. గ్రామ స్థాయిలో సేవలందిస్తున్న వి.ఓ.ఎ ల కష్టాలను గుర్తించి, వారి జీతాల పెంపు విషయాన్ని రానున్న అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించి, రాష్ట్ర ముఖ్యమంత్రి కు విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే, విధులు నిర్వర్తిస్తూ పాటు స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పెంచుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న కొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వి.ఓ.ఎ ను ప్రత్యేకంగా సత్కరించారు. ఇంట్లో 10 గేదెలను పెంచుతూ పాల వ్యాపారం నిర్వహిస్తున్న ఆయన కృషిని ప్రశంసిస్తూ, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఉద్యోగంతో పాటు స్వయం ఉపాధి చేపట్టడం ద్వారా ఆర్థికంగా ముందుకు వెళ్లవచ్చని, ఇతరులు కూడా ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు.ముఖ్యంగా, డ్వాక్రా సంఘాల స్థాపనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గురించి ప్రస్తావిస్తూ మహిళా సాధికారతకు పునాది వేసింది డ్వాక్రా వ్యవస్థ. 30 సంవత్సరాల క్రితమే ప్రారంభించిన ఈ ఉద్యమం వల్లే ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారు" అని అయన పేర్కొన్నారు.వీవోఏలు చాలా కాలంగా ఉచిత స్మార్ట్ ఫోన్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వారి కోరికను నెరవేర్చడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ ఫోన్ల ద్వారా గ్రామ స్థాయిలో డేటా సేకరణ, పథకాల అమలు, లబ్ధిదారుల వివరాల నమోదు వంటి పనులు మరింత సులభతరం అవుతాయని అయన పేర్కొన్నారు.అలగే డ్వాక్రా మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. మహిళల కుటుంబాల్లోని పిల్లల విద్య, వివాహాల కోసం తక్కువ వడ్డీతో రుణాలు అందించే కొత్త పథకాలను ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ సంకల్పమని అయన తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, నాలుగు మండలాల అధికారులు, డ్వాక్రా మహిళలు, వీవోఏలు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ కో-ఆప్షన్ ఎన్నికలు : బీజేపీ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22(వార్త సంధ్య ) :** కామారెడ్డి పురపాలక సంఘం కో-ఆప్షన్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్టీ నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ ప్రక్రియ గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మార్గదర్శకత్వంలో జరిగింది.మాజీ ప్రజా ప్రతినిధుల కోటా కింద మాజీ కౌన్సిలర్లు పెద్దబోయిన ప్రవీణ్, హన్మడ్ల మానస, అలాగే విశ్రాంత గెజిటెడ్ ఉద్యోగి ప్రభాకర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.ఇక మైనారిటీ కో-ఆప్షన్ సభ్యులుగా షైక్ వసీమ్, నసీమ్ భేగం తమ నామినేషన్లు సమర్పించారు. ఈ నామినేషన్లతో కామారెడ్డి మున్సిపల్ రాజకీయాలు మరింత ఉత్కంఠ భరితంగా మారనున్నాయి.

## బాన్సువాడలో ఆర్టీసీ జేఏసీ సమ్మెకు బీజేపీ నాయకుల మద్దతు

కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని పిలుపు



**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 22, వార్త సంధ్య:** బాన్సువాడలో ఆర్టీసీ జేఏసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు భారతీయ జనతా పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాన్సువాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్నారై కోనేరు శశాంక్, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సున్నం సాయిలు పాల్గొన్నారు.అదేవిధంగా టౌన్ మండల అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి, పొతంగల్ మాజీ మండల అధ్యక్షుడు సీనియర్ నాయకుడు ప్రకాష్ పాటిల్, రుద్రూర్ మండల అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ, టౌన్ ఉపాధ్యక్షుడు గుడుగుట్ల అనిల్, గోపి, బల్వీర్ సింగ్, నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్మికుల ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నాయకులు పిలుపునిచ్చారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం ...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , మే -07 సాయంత్రం 5 గంటల లోపు కరీంనగర్ జిల్లా

గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి

మే -14న లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక చేయబడును

3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22( వార్త సంధ్య ) :** 2026-27 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మే 7 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.మూడవ తరగతిలో లంబాడ బాలికలకు ఒకటి, బాలురకు ఒకటి, ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. ఐదవ తరగతిలో గోండు బాలురకు ఒకటి, 8వ తరగతి లో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం,కులం,బర్త్,స్టడీ సర్టిఫికెట్,ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను మే 07 లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని,వచ్చిన దరఖాస్తుల నుండి మే 14న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9502664044, 9959914511 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మైనారిటీ గురుకుల విద్యార్థుల అద్భుత ఫలితాలు అభినందనీయం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యార్థులు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22( వార్త సంధ్య) :** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మైనారిటీ గురుకుల విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు విద్యార్థులతో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఫలితాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఫలితాలు జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి విద్యార్థిని వారి ఫలితాల గురించి అడగగా, విద్యార్థులు తమ మార్కులను వివరించారు. శ్రీ శాంతి 482/500, షీబా 480/500 మార్కులు సాధించినట్లు తెలిపారు. చంద్ర వైష్ణవి 491/500 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించి, టీజీఎంఆర్ఈఐఎస్ లో 1వ స్థానం పొందినట్లు పేర్కొన్నారు. కె.హర్షిత 485/500 మార్కులు సాధించగా, సువర్ణ రాణి 943/1000, నస్రీన్ 891/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు. లక్ష్మీ ప్రసన్న 981/1000 మార్కులతో టీజీఎంఆర్ఈఐఎస్ లో స్థానం పొందినట్లు, అఖిల 973/1000 మార్కులు సాధించినట్లు చెప్పారు. శివ సంజన మరియు శ్రీ హర్షిత ఇద్దరూ 455/470 మార్కులు సాధించగా, నిదా కౌనిన్ 990/1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. మనోగ్న 436/440 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించగా, రిమ్షా 964/1000 మార్కులు సాధించినట్లు వివరించారు. విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు రాష్ట్ర స్థాయిలో కూడా మంచి గుర్తింపు తీసుకువచ్చాయని కలెక్టర్ తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలు సాధించవచ్చని ప్రోత్సాహం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల మంత్రి జోక్యం చేసుకోవాలి

బూడిద గణేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు

**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 22 (వార్త సంధ్య) :** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ఆర్టీసీ కార్మికులు రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది బుధవారం మంథని ఆర్టీసీ డిపో కార్మికులు విధులు బహిష్కరించి గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఆర్టీసీ కార్మికుల ఇతర సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ గా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారు కాబట్టి మంత్రి వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమ్మె విషయంలో జోక్యం చేసుకొని ఆర్టీసీ సంఘాల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే ఆర్టీసీ యాజమాన్యం సమ్మెను విచ్చినం చేయడానికి ప్రయత్నం చేస్తుందని శిక్షణలేని డ్రైవర్లతో బస్సులు నడిపించడం వల్ల బస్సులు ప్రమాదాలకు గురవు తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఏ బస్సు ప్రమాదానికి గురైన ఆర్టీసీ యాజమాన్యం,ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ పెద్ద సంక్షేమ రంగమని గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణాలు చేస్తున్నారని ఇలాంటి సేవా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరి పైన ఉందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేసి ఆర్టీసీ ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారి (హైవే) పరిసర గ్రామాల్లో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రోడ్డు పక్కన చెత్త పేరుకుపోకుండా కట్టుదిట్టమైన చర్యలు

డీపీఓ,డీఎల్పీఓలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22( వార్త సంధ్య ) :** రాజీవ్ రహదారి (హైవే) వెంట ఉన్న గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, రోడ్డు పక్కన ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాజీవ్ రహదారి గర్రెపల్లి నుండి రామగుండం వరకు రోడ్డు పక్కన ఎక్కడా చెత్త వేయకుండా నిరంతరం శుభ్రత నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హైవే వెంట ఉన్న గ్రామాలు రోడ్డు పక్కల శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహించాలని, గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు పక్కన చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ నరేందర్,సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మర్చిపోలేని జ్ఞాపకాలను విగ్రహాల్లో చూసుకుంటరు

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 22 (వార్త సంధ్య ) :** తమ పిల్లల జ్ఞాపకాలను మర్చిపోలేక విగ్రహాల్లోనే వారి జ్ఞాపకాలను చూసుకుంటారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహదేవ్ పూర్ మండలం అంబటి పల్లి గ్రామంలో పట్టి మధుసూదన్, శివమనోజ్ తోగరి రక్షిత్‌లు గత ఏడాది మేడిగడ్డ బ్యారేజ్‌లో మునిగి చనిపోగా వారి ప్రథమ వర్ధంతి సందర్భంగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా అందించిన విగ్రహాలను భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ తో కలిసి ఆయన ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా చిన్నారుల మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం మేడిగడ్డ బ్యారేజీ వద్ద స్నానానికి వెళ్లి తండ్రి, మేనమాన కళ్ల ముందే నీటిలో మునిగి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే చిన్న వయస్సులోనే తమ పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు వారి జ్ఞాపకాలను మర్చిపోలేకపోయారని, చిన్నారులు గుర్తుండేలా వారి జ్ఞాపకార్థంగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా విగ్రహాలు అందిస్తే వారి తల్లిదండ్రులు మండపాలు ఏర్పాటు చేసుకుని ఆవిష్కరణ చేశారన్నారు. చిన్నారులు ఏ విధంగా ఉండేవారో అదే రీతిలో వరంగల్ వాస్తవ్యులు బాలరాజు విగ్రహాలను తయారు చేసి ఇచ్చారని, గతంలో మంథని లో ఏర్పాటు చేసుకున్న అనేక మంది మహనీయుల విగ్రహాలను ఆయనే తయారు చేసి ఇచ్చారని తెలిపారు. అనంతరం విగ్రహాలు తయారు చేసి ఇచ్చిన బాలరాజును శాలువాతో సన్మానించారు.

## ఫరీద్‌పేట్ గ్రామ పంచాయతీలో అక్రమాల ఆరోపణలు

**తీర్మానాలు లేకుండా నిధుల వినియోగం**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 ( వార్త సంధ్య) :** ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారికి వార్డ్ మెంబర్ల ఫిర్యాదు పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామపంచాయతీలో నిధుల వినియోగంపై తీవ్రమైన అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కలిసి సర్పంచ్ జీడిపల్లి నర్సింహా రెడ్డి పై ఫిర్యాదు చేశారు. వార్డ్ మెంబర్ల ఆరోపణల ప్రకారం గ్రామపంచాయతీ నిధులు ఎలాంటి తీర్మానాలు లేకుండా వినియోగించబడుతున్నాయి. బాడీ మీటింగ్‌లు నిర్వహించకుండా ఖర్చులు చేస్తున్నారని తెలిపారు. వార్డ్ మెంబర్లను పూర్తిగా పక్కన పెట్టి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. పాత బిల్లులు చెల్లించకపోవడం, పని చేసిన వారికి డబ్బులు ఇవ్వకపోవడం జరుగుతుండగా, ఎంపిక చేసుకుని కొంతమందికి మాత్రమే చెల్లింపులు చేస్తున్నారని తెలిపారు. ఇది పారదర్శకతకు విరుద్ధమని వార్డ్ సభ్యులు పేర్కొన్నారు.సర్పంచ్ 22-12-2025న పదవిలోకి వచ్చినప్పటికీ, 2023 డిసెంబర్ మరియు 2024 ఆగస్టు కాలానికి చెందిన పనులకు రూ.2,67,327 బిల్లులు డ్రా చేసినట్లు ఆరోపించారు. పదవిలోకి రాకముందు పనులకు బిల్లులు ఎలా తీసుకుంటారన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. పాత బకాయిలు చెల్లించాలని అడిగినప్పుడు సర్పంచ్ అవమానకరంగా మాట్లాడినట్లు వార్డ్ మెంబర్లు తెలిపారు. ప్రజల డబ్బును వ్యక్తిగతంగా భావిస్తున్నట్లు వ్యాఖ్యానించారని ఆరోపించారు. ఇంకా బి.ఆర్.ఎస్ ప్రభుత్వ కాలంలో వైస్ ఎంపీపీ, ఇంచార్జి ఎంపీపీగా పనిచేసిన సమయంలో కూడా అనేక అక్రమాలు జరిగినట్లు ఆరోపిస్తూ, ఆ కాలానికి సంబంధించిన వ్యవహారాలపై కూడా సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వార్డ్ మెంబర్లు కోరారు. ఈ అంశం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ నిధుల వినియోగంలో పారదర్శకత అవసరమని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

## 148 కోట్లతో అప్రోచ్ రోడ్ల నిర్మాణం

**1:4 నిష్పత్తిలో ప్రతిపాదనలు పంపండి**

**ఇన్ఫ్రా స్ట్రక్చర్ మరియు క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 22. :** రాష్ట్రంలో మూడు సంవత్సరాల క్రితం బ్రిడ్జిలు నిర్మించినప్పటికీ వాటికి అప్రోచ్ రోడ్లు నిర్మించకపోవడం మూలంగా అవి నిరూపయోగంగా ఉన్నాయి, సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఇన్ఫ్రా స్ట్రక్చర్ మరియు క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన రూ.148 కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. సరైన పద్ధతిలో ప్రతిపాదనలు పంపితే ఆమోదం తెలపడం, అమలు చేయడం సులభం అవుతుందని పనులు వేగవంతం అవుతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. 1:4 నిష్పత్తిలో వివిధ శాఖల నుంచి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపితే సబ్ కమిటీలు చర్చించి ఆమోదం తెలుపుతామని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని జూన్ 8 లోపల అప్రోచ్ రోడ్ల నిర్మాణం పూర్తి కావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రగతిని తాను ప్రత్యేకంగా ప్రతి వారం సమీక్షిస్తానని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. టెండర్లు పిలవడం, పనులు చేపట్టడం , నాణ్యతతో పనులు పూర్తి చేయడం వంటి అన్ని అంశాలను తాను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో లేడీస్ జిమ్ & జుంబా స్టూడియో ఏర్పాటు

**పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని, మేయర్ గణేష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 22 (వార్త సంధ్య) :** పాల్వంచ పట్టణ పరిధి 40వ డివిజన్ లో లేడీస్ జిమ్ & జుంబా స్టూడియో ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత హాజరయ్యారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో అత్యాధునిక సదుపాయాలతో జిమ్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓలంపిక్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, జిమ్ ట్రైనర్ సింధు, 6వ డివిజన్ కార్పొరేటర్ బిఎస్ రావు, 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత, 2వ డివిజన్ కార్పొరేటర్ భవిత కిరణ్, 40వ డివిజన్ కార్పొరేటర్ సాయిబాబా, 41వ డివిజన్ కార్పొరేటర్ అన్నపూర్ణ , 45వ డివిజన్ కార్పొరేటర్ దంతేబోయిన నరేష్, మాజీ పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ మహిపతి రామలింగం, యువజన కాంగ్రెస్ నాయకులు భరత్ మరియు పురప్రముఖులు, యువత, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన నాయకుడు కేసీఆర్

**ప్రెస్‌మీట్‌లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 22 (వార్త సంధ్య) :** ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణాకు వ్యతిరేకంగా ఆనాటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి నీ వల్లెంకుంటకు తీసుకువచ్చి తెలంగాణ వాదాన్ని అణిచివేయాలని చూసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఈనాడు తెలంగాణ ఉద్యమనేత మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టించడానికే కాటారం మండలంలో మీటింగ్ పెట్టి సీఎం రేవంత్‌రెడ్డిని తీసుకువచ్చాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. బుధవారం కాటారం మండల కేంద్రంలో భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నస్తూరిపల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో నిర్వహించిన మీటింగ్ కాటారం మండలాన్నే అపవిత్రం చేసిందన్నారు. రేవంత్‌రెడ్డి గొంతెత్తి మాట్లాడితే గొప్పగా అనుకుంటున్నాడేమో గానీ ఆయన మాటలు విని సమాజమంతా అసహించుకుందని అన్నారు. ముఖ్యమంత్రి అనే విషయాన్ని మర్చిపోయి మురికినోటితో నోటికచ్చినట్లు మాట్లాడాడని, ఒక మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌ను చెట్టుకు కట్టేసి కొడుతామంటాడా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంటే కావాలనే కేసీఆర్‌ను తిట్టించడం కోసమే ఇక్కడ మీటింగ్ పెట్టించాడని అర్థం అవుతుందన్నారు. ఆనాడు పీవీ నర్సింహారావు నాలుగు సార్లు మంథనికి ప్రాతినిధ్యం వహించారని, ఆయనకు ఓట్లు వేసి గెలిపించుకున్న గడ్డ మంథని అని ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలన ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిందని గొప్పలు చెప్పుకుంటున్నారని, ఆరు గ్యారెంటీలు,420హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సీడీల గురించి చెప్పి భుజాలు చరుసుకుంటున్నారని, ఇచ్చిన హామీలెన్నీ అనే విషయాన్ని ఎందుకు చెప్పడం లేదన్నారు. మానీఫెస్టో కమిటి చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ రాసిన గ్యారెంటీ కార్డులో నాలుగే ఉన్నయా అని ప్రశ్నించారు. అందులో మహిళలకు 2500, రైతులకు 15వేలు, కౌలు రైతులకు ఇస్తమన్నవి ఏవీ అని ప్రశ్నించారు. పించన్‌లు పెంచకుండా, యువ వికాసం అమలు చేయకుండా గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మూడేళ్లకు 3వేల ఇండ్లు మంజూరీ చేసిండ్లవి అవి కూడా ఎన్నికలు వచ్చిన సమయంలోనే ఓట్ల కోసం ఇచ్చారని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన నాయకుడు కేసీఆర్‌ని చెట్టుకు కట్టేసి కొడుతా అంటారా ,చిన్నా పెద్దా అనే తేడా లేకుండా మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. ఆనాడు వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తమని తొమ్మిదివందల రోజులైనా అమలు చేయకపోవడం చేతకాని తనానికి నిదర్శనమన్నారు. ఆనాడు ఉద్యమకారులను తుపాకులతో బెదిరించిన విషయం ఇంకా ప్రజలు మర్చిపోలేదన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని ఇక పనికిరాదని మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి నిన్న అదే కాళేశ్వరం మీదుగా కాన్వాయ్‌లో ఎలా వెళ్లావని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి ఒక ప్రాంతంలో జరిగే మీటింగ్ వస్తున్నాడంటే ఆ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించడమో, ఏదైనా పరిశ్రమను తీసుకురావడమో జరుగుతుంది కానీ ఇక్కడ మాత్రం కేవలం కేసీఆర్‌ను తిట్టాలనే ఆలోచనతోనే మీటింగ్ పెట్టారన్నారు. నియోజకవర్గంలో అనేక వనరులు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకుని పరిశ్రమనో, ఫ్యాక్టరీనో తీసుకువచ్చి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకశాలు కల్పించాలని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. 40ఏండ్లుగా దుద్దిళ్ల కుటుంబానికి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే ఏ ఒక్కరికి మేలు చేయకపోగా వేలకోట్ల రూపాయలు సంపాధించుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈనాడు చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తామని సీఎం మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఆనాడు తమ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తామని మంథని ఎమ్మెల్యే మాట్లాడాడని, అంటే ప్రజలను చిన్న కాళేశ్వరం పేరుతో మరోసారి మోసం చేశాడని అర్థం అవుతుందన్నారు. ఆరెంద మానేరుపై వంతెనకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశాడని, ఆ పనులు ఎన్నడు మొదలు పెడుతారో అర్థం కావడం లేదన్నారు. డిసెంబర్ 04న మంథని గోదావరినదిపై వంతెనకు శిలాఫలకం వేశాడని, కానీ రెండున్నర ఏండ్ల క్రితమే వంతెనకు జీఓ వచ్చిందని, శిలాఫలకం వేసి ఏడాది కాబోతుందని ఇప్పటి వరకు పనులు ముందుకు సాగడంలేదన్నారు. కేవలం అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం చేస్తారని, అబద్దాలతోనే అధికారం నడిపిస్తారని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు కేసీఆర్ తెలంగాణాను సాధించకపోతే ఈనాడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవాడా దుద్దిళ్ల శ్రీధర్ మంత్రిగా ఉండేవాడా అని ప్రశ్నించారు. మీ మాటలు, మీ అబ్దాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రేవంత్‌రెడ్డి, ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఆయన హితవు పలికారు.

## కాళేశ్వరంపై హైకోర్టులో వచ్చిన తీర్పు కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు, అందుకు బాధ్యులైన వారెవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు.



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 22 :** జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.6 కొట్టివేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. కానీ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పు బట్టలేదు. కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించింది. కమిషన్ ఫైండింగ్స్ ను కూడా హైకోర్టు తప్పుబట్టలేదు. కమిషన్ ఆఫ్ ఇంక్వయిరీ చట్టం 1952లోని సెక్షన్ 3 ప్రకారం +ూ.వీం.చీశీ.6 ద్వారా ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ రాజ్యాంగబద్ధమేనని కోర్టు స్పష్టం చేసింది. కమిషన్ ఏర్పాటు అధికార పరిధిని మించింది కాదు.. అసమంజసం కాదు, అక్రమం కాదు, అని కూడా స్పష్టం చేసింది. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. పిటిషనర్లకు నిర్ణీత ఫార్మాట్ ప్రకారం నోటీసు ఇవ్వలేదనే టెక్నికల్ అంశాన్ని తప్పుబట్టింది. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదిక ఆధారంగా వారిపై చర్యలు తీసుకోవద్దని పిటిషనర్లకు రిలీఫ్ ఇచ్చినట్లు తెలిపింది. ఇప్పటికే మా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, అవకతవకలపై సీబీఐతో విచారణ చేపట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే సీబీఐకు లేఖ రాసింది. ఈ రోజు వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదు. హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తరువాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయింది నిజం. ప్రాజెక్టుకు ఎంచుకున్న సైట్ నుంచి డిజైన్ల నుంచి నిర్మాణాలు, నిర్వహణ అన్నిచోట్ల అవకతవకలు జరిగాయి. అన్నీ లోపాలే ఉన్నాయి. వారికి నోటిసులు ఇవ్వలేదనే కారణంగా, వాళ్లపై కమిషన్ చేసిన రిమార్క్స్ మాత్రమే ఇన్ ఆపరేటివ్గా ఉంటాయని హైకోర్టు తెలిపింది. ఇది పూర్తిగా ప్రొసిజరల్, టెక్నికల్ అంశం. కాళేశ్వరం ప్రజల కళ్లముందే కుంగిపోయింది. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీ లో ఏడో బ్లాక్ కుంగిపోయింది. ఆ బ్యారేజీ దగ్గరికి వెళితే ఎవరికైనా కుంగిన తీరు కనబడుతుంది. లక్ష కోట్లతో కట్టిన బ్యారేజీ మూడేండ్లకే కుంగిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కట్టిన ప్రాజెక్టు వాళ్ల హయంలోనే కుంగిపోయింది. అందుకు కారణా లేమిటో తేల్చాల్చిన బాధ్యత.. మా ప్రజా ప్రభుత్వంపై ఉంది. కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా బ్యారేజీల కుంగుబాటుకు దారి తీసిన కారణాలు, డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపాలపై తమ ప్రాథమిక నివేదికను బీఆర్ఎస్ హయాంలోనే సమర్పించింది. బ్యారేజీలకు ఎంచుకున్న ప్రాజెక్టు సైట్ నుంచి డిజైన్లు, నిర్మాణంలో జరిగిన లోపాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ కమిషన్ బయటపెట్టింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలు, అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన రిటైర్డ్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కూడా ఇంజనీర్లను, ఐఏఎస్ లను, అప్పటి పరిపాలనా బాధ్యులను విచారించి తమ నివేదికను వెల్లడించింది. బాధ్యులెవరు, దోషులెవరు.. ఎక్కడెక్కడ తప్పులు జరిగాయి.. ఏమేం లోపాలు న్నాయి.. ఎన్డీఎస్ఏతో పాటు విజిలెన్స్, పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలపై ఆగస్ట్ నెలలోనే ప్రభుత్వం అసెంబ్లీలో చర్చకు పెట్టింది. విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికల ఆధారంగా దర్యాప్తు జరపాలని సీబీఐ విచారణకు ప్రభుత్వం లేఖ రాసింది. గత ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఈ దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ జీవోతో పాటు నోటిఫికేషన్ జారీ చేసింది. హైకోర్టు తీర్పుతో సీబీఐ విచారణకు ఎలాంటి ఇబ్బంది లేదు. తీర్పు కాపీ వచ్చాక ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుంది. రెండేండ్లుగా ఆ ప్రాజెక్టు నుంచి చుక్క నీరు అందలేదు. ప్రతి ఏడాది ఈ ప్రాజెక్టు పేరిట ప్రభుత్వం రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకు అప్పులు, వడ్డీలు భరిస్తుంది. కేవలం రెండు ఫిల్లర్లు కాదు.. మొత్తం పౌండేషన్.. మొత్తం మూడు బ్యారేజీల పునాదులు అనుమానాస్పదంగా ఉన్నాయని ఇప్పటికే దేశంలో పేరొందిన సంస్థల నిపుణులందరూ అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా మానవ తప్పిదం. దేశంలోనే ఇది అతి పెద్ద విధ్వంసం. అమూల్యమైన ప్రజాధనం వృథా అయింది. దీనికి బాధ్యులెవరో ప్రజల ముందు నిలబెట్టాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది.

## పలివెల వడ్ల మార్కెట్‌లో భారీ అవినీతి బహిర్గతంతూకం పేరుతో రైతులపై దోపిడి వేలల్లో నష్టం

**వార్త సంధ్య ప్రతేక కథనం**

**మునుగోడు,: ఏప్రిల్ -22. :** మునుగోడు మండలం పలివెల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అక్రమాలు ఇప్పుడు బహిర్గతమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, మధ్యవర్తుల దౌర్జన్యం కలిసి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గత వారం గ్రామ పెద్దలు,స్థానిక నాయకుల సమక్షంలో మార్కెట్ ప్రారంభమయ్యింది. ఆ సమయంలో అధికారులు స్పష్టంగా "వడ్లు తాలు పట్టినవే కొనుగోలు చేస్తాం" అని ప్రకటించారు. దీంతో రైతులు అప్పులు చేసి, భారీ ఖర్చుతో జేసీబీలు, ట్రాక్టర్లతో వడ్లను తాలు పట్టించారు.

**కానీ, తాజాగా పరిస్థితి పూర్తిగా మారిపోయింది.**

తాలు పట్టిన రైతుల నుంచి బస్తాకు 42 కేజీలు జోకడం

తాలు పట్టని రైతుల నుంచి కూడా అదే 42 కేజీలు తీసుకోవడం

ఇది రైతుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. తాలు పట్టిన రైతులకు ప్రయోజనం ఉండాల్సిన చోట, వారికి ఒక్కొక్కరికి సుమారు ₹8,000 నుంచి ₹10,000 వరకు నష్టం వస్తోందని బాధితులు



వాపోతున్నారు.

**ఇక సమీపంలోని కచలాపురం గ్రామంలో మాత్రం**

తాలు పట్టిన రైతుల నుంచి 41 కేజీలు

తాలు పట్టని రైతుల నుంచి 42 కేజీలు మాత్రమే తీసుకుంటున్నారు.

అయితే పలివెలలో మాత్రం ఒకే విధంగా అధిక కేజీలు జోకడం అనుమానాలకు తావిస్తోంది.

మాఫియా నీడలో మార్కెట్?

**రైతుల ఆరోపణల ప్రకారం:**

తూకం ప్రక్రియలో పారదర్శకత లేదు

కొంతమంది మధ్యవర్తులు, కొనుగోలు సిబ్బంది కుమ్మక్కయ్యారు

నిబంధనలు ఉద్దేశపూర్వకంగా మారుస్తున్నారు

దీంతో "మార్కెట్ మాఫియా ఆధీనంలో నడుస్తుందా?" అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**రైతుల డిమాండ్:**

తక్షణమే అవినీతి పై విచారణ జరపాలి

ఒకే విధమైన తూకం నిబంధనలు అమలు చేయాలి

నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

అధికారులు స్పందిస్తారా?

రైతుల కష్టాన్ని దోచుకుంటున్న ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, న్యాయం చేస్తారా లేదా అన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

## గవర్నర్ ను కలిసిన దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి సరస్వతి అంత్య పుష్కరాలకు గవర్నర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 22 :** హైదరాబాద్, ఏప్రిల్ 22, 2026: దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ ఎన్. హనుమంతరావు లు బుధవారం లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను కలిశారు. రానున్న సరస్వతి అంత్య పుష్కరాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోదావరి పుష్కరాలు (జూన్ 26 నుంచి జూలై 7, 2027 వరకు), సరస్వతి అంత్య పుష్కరాలు (మే 21 నుంచి జూన్





1, 2026 వరకు) నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి గవర్నర్‌కు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పుష్కరాలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్ తెలిపారు. భక్తుల వసతి సదుపాయాలు, క్రౌడ్ మేనేజ్మెంట్ చర్యలు, ముఖ్య ఆలయాలువాటి ప్రాధాన్యత, శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై గవర్నర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిశోర్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.




### గవర్నర్‌ను కలిసిన ఎమ్మెల్యే

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ బుధవారం లోక్ భవన్‌లో గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.గవర్నర్‌ను కలిసిన ఎంసిఈఎంఈ కమాండెంట్ ఎంసిఈఎంఈ, సికింద్రాబాద్ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నే (ఏవీఎస్ఎం, వీఎస్ఎం) బుధవారం లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంసిఈఎంఈలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలు, సంస్థ కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను గవర్నర్ కు వివరించారు.

# ప్రియుడి కోసం తండ్రికి షాక్... కిలో బంగారం మాయం చేసిన కూతురు!

**యజమాని కూతురితో ప్రేమ నాటకమాడిన మేనేజర్ సాగర్**

**బ్రెయిన్ ట్యూమర్ అంటూ నమ్మించి ఆర్థిక సహాయం కోరిన వైనం**

**ప్రియుడి మాటలు నమ్మి కిలో బంగారం ఇచ్చిన యువతి**

**పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన మోసం**

**నిందితుడి అరెస్ట్.. 20 తులాల బంగారం రికవరీ**



నమ్మకంగా పనిచేస్తున్నాడనుకున్న వ్యక్తే యజమాని కుటుంబానికి తీరని ద్రోహం చేశాడు. ప్రేమ పేరుతో యజమాని కుమార్తెను వంచించి, ఆమె నుంచి ఏకంగా కిలో బంగారు ఆభరణాలను కాజేశాడు. బ్రెయిన్ ట్యూమర్ అంటూ నాటకమాడి ఈ భారీ మోసానికి పాల్పడ్డాడు. హైదరాబాద్‌లోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి చైతన్యపురిలో టైల్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఆయన వద్ద 34 ఏళ్ల సాగర్ గత నాలుగేళ్లుగా మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. నమ్మకంగా ఉంటూ యజమాని కుటుంబంతో కలిసిపోయాడు. ఈ క్రమంలోనే యజమాని కుమార్తెతో పరిచయం పెంచుకుని, ఆమెను ప్రేమ పేరుతో తనవైపు తిప్పుకున్నాడు. సాగర్‌కు అప్పటికే పెళ్లయ్యి ఒక పాప కూడా ఉండటం.. ఇంట్లో ఒకడిలా చూసుకుంటుండటంతో యజమానికి అతడి ప్రవర్తన పట్ల అనుమానం రాలేదు. కొంతకాలం తర్వాత తన పథకాన్ని అమలు చేయడం మొదలుపెట్టాడు. తనకు బ్రెయిన్ ట్యూమర్ ఉందని, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానంటూ ఆమె ముందు కన్నీటిపర్యంతమయ్యాడు. అతని మాటలను పూర్తిగా నమ్మిన ఆ యువతి, ప్రియుడిని కాపాడుకోవాలని నిర్ణయించుకుంది. ఇంట్లో ఎవరికీ తెలియకుండా లాకర్‌లో ఉన్న కిలో బంగారు ఆభరణాలను తీసుకెళ్లి అతనికి ఇచ్చింది. ఆ బంగారంలో కొంత అమ్మి అప్పులు తీర్చుకున్న సాగర్, మిగిలిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడపడం ప్రారంభించాడు. ఖరీదైన దుస్తులు, వస్తువులు కొంటూ తన జీవనశైలిని మార్చుకున్నాడు. ఇదిలా ఉంటే.. ఈ నెల 17న వ్యాపారి కుటుంబం తమ సొంతూరు వెళ్లేందుకు సిద్ధమవుతూ లాకర్‌ను పరిశీలించగా, కిలో బంగారం కనిపించకపోవడంతో షాక్‌కు గురయ్యారు. వెంటనే చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, కుటుంబ సభ్యులను విచారించగా, కుమార్తె ప్రవర్తనపై అనుమానం వచ్చింది. ఆమెను లోతుగా ప్రశ్నించడంతో అసలు విషయం వెల్లడించింది. ఆమె ఇచ్చిన సమాచారంతో పోలీసులు నిందితుడు సాగర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 20 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పహల్గామ్ నెత్తుటి జ్ఞాపకం.. ఏడాది తర్వాత కూడా వీడని విషాదం.. ప్రధాని మోదీ భావోద్వేగ ట్వీట్

**పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది పూర్తి**

**'ఎక్స్' వేదికగా అమరులను స్మరించుకున్న ప్రధాని మోదీ**

**ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని స్పష్టీకరణ**

**ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్**





జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన అత్యంత హేయమైన ఉగ్రదాడికి నేటితో సరిగ్గా ఏడాది పూర్తయ్యింది. 2025 ఏప్రిల్ 22న జరిగిన ఈ దుర్ఘటనలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకరమైన రోజుపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా భావోద్వేగంగా స్పందించారు. దాడిలో మరణించిన వారిని స్మరించుకుంటూ, వారి కుటుంబాలకు దేశం మొత్తం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉగ్రవాదంపై భారత్ తన పోరాటంలో ఎప్పటికీ వెనకడుగు వేయదన్నారు. "గతేడాది ఇదే రోజున జరిగిన దారుణమైన పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులను స్మరించుకుంటున్నా. వారిని ఎన్నటికీ మరచిపోలేము. ఈ నష్టం నుంచి కోలుకుంటున్న మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఒక దేశంగా మనం దుఃఖంలోనూ, సంకల్పంలోనూ ఐక్యంగా నిలబడ్డాం. భారతదేశం ఏ రూపంలోనూ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఉగ్రవాదుల హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావు" అంటూ ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

**ఏడాది క్రితం ఏం జరిగింది?**

గతేడాది ఏప్రిల్ 22న దక్షిణ కాశ్మీర్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన పహల్గామ్‌లోని బైసన్ పచ్చిక బయళ్లలో ఈ దారుణం చోటుచేసుకుంది. పర్యాటకులపై ఉగ్రవా దులు విచక్షణార హితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఒక స్థానికుడితో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 25 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి దేశవ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం కఠిన చర్యలు చేపట్టింది. దాడి జరిగిన కొద్ది రోజులకే, మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ భూభాగంలో సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో వందకు పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టి పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక పంపింది. అంతేకాగాక పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు పారిపోకముందే వారిని మట్టుబెట్టేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టింది. ఈ రెండు ఆపరేషన్ల ద్వారా ఉగ్రవాద చర్యలను సహించేది లేదని భారత్ ప్రపంచానికి స్పష్టమైన సంకేతం ఇచ్చింది.

# అగ్నిగుండంగా భారత్.. ప్రపంచంలోని 20 హాటెస్ట్ నగరాల్లో 19 మనవే!

**బిహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లలో 44 డిగ్రీల ఉష్ణోగ్రతల నమోదు**

**ఏప్రిల్ 24 వరకు వడగాల్పులు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరిక**

**నిర్మలమైన ఆకాశం, పొడి గాలులే ప్రధాన కారణమని నిపుణుల విశ్లేషణ**

**టాప్ 20 జాబితాలో భారత్ వెలుపల ఉన్న ఏకైక నగరం నేపాల్‌లోని లుంబిని**





| RANK | CITY | TEMPERATURE | STATUS | WEATHER CONDITION |
|---|---|---|---|---|
| 1. | Bhagalpur, Bihar, India | 44 °C | EXTREME HOT | Sunny |
| 2. | Talcher, Odisha, India | 44 °C | EXTREME HOT | Sunny |
| 3. | Asansol, West Bengal, India | 44 °C | EXTREME HOT | Sunny |
| 4. | Begusarai, Bihar, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 5. | Motihari, Bihar, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 6. | Munger, Bihar, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 7. | Bhojpur, Bihar, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 8. | Siwan, Bihar, India | 43 °C | EXTREME HOT | Sunny |
| .9. | Bettiah, Bihar, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 10. | Balangir, Odisha, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 11. | Durgapur, West Bengal, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 12. | Paschim Medinipur, West Bengal, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 13. | Lumbini Sanskrtik, Lumbini Province, Nepal | 43 °C | EXTREME HOT | Sunny |
| 14. | Birbhum, West Bengal, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 15. | Gorakhpur, Uttar Pradesh, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 16. | Kulti, West Bengal, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 17. | Bankura, West Bengal, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 18. | Varanasi, Uttar Pradesh, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 19. | Raniganj, West Bengal, India | 43 °C | EXTREME HOT | Sunny |
| 20. | Dalurband, West Bengal, India | 43 °C | EXTREME HOT | Sunny |

Source: AQI.in | Data as of April 21, 2026, 12:21 pm IST — Stay hydrated. Stay safe. Avoid sun exposure.

ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలకు భారత్ కేంద్రంగా మారింది. ఏప్రిల్ 21న~ూు×.అఅ విడుదల చేసిన డేటా ప్రకారం ప్రపంచంలోని 20 అత్యంత వేడి నగరాల జాబితాను పరిశీలిస్తే అందులో 19 నగరాలు భారత్‌లోనే ఉన్నాయి. దేశంలోని ఉత్తర, మధ్య, తూర్పు ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి. బిహార్‌లోని భాగల్‌పూర్, ఒడిశాలోని తాల్చేర్, పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్ నగరాలు 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాయి. వీటితో పాటు బిహార్‌లోని బెగుసరాయ్, మోతిహారి, ముంగేర్, భోజ్‌పూర్, సివాన్‌లతో పాటు పశ్చిమ బెంగాల్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ జాబితాలో భారత్ వెలుపల ఉన్న ఏకైక ప్రాంతం నేపాల్‌లోని లుంబిని కావడం గమనార్హం. మరోవైపు, ఏప్రిల్ 22 నుంచి 24 వరకు దేశంలో వడగాల్పుల తీవ్రత కొనసాగుతుందని, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. సాధారణంగా గరిష్ఠ ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటితే దానిని వడగాల్పుగా పరిగణిస్తారు. వాతావరణ నిపుణుల ప్రకారం ఈ తీవ్రమైన వేడికి పలు కారణాలు ఉన్నాయి. నిర్మలమైన ఆకాశం కారణంగా సూర్యరశ్మి నేరుగా భూమిని తాకడం, హిమాలయాల్లో మంచు కవచం తగ్గడం, వాయవ్య దిశ నుంచి పొడి గాలులు వీయడం వంటివి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. సముద్రపు నీటి ఉష్ణోగ్రతల్లో మార్పులు కూడా దీనికి దోహదం చేస్తున్నాయని విశ్లేషిస్తున్నారు. రాబోయే వారాల్లో కూడా వేడి తీవ్రత కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు.

# ఏపీ రాజ్యసభ రేసులో అనూహ్య పరిణామం.. అన్నామలై పేరు పరిశీలన!

**ఏపీ కోటాలో రాజ్యసభకు తమిళనాడు బీజేపీ నేత అన్నామలై పేరు పరిశీలన**

**రాష్ట్రంలో ఖాళీ అవుతున్న 4 స్థానాల్లో బీజేపీకి ఒకటి కేటాయించే అవకాశం**

**గతంలోనూ ప్రచారం జరిగినా.. ఈసారి అన్నామలైకి ఛాన్స్ ఖాయమంటున్న వర్గాలు**

**జనసేన నుంచి తొలిసారిగా పెద్దల సభకు సభ్యుడు.. రేసులో లింగమనేని రమేశ్**

**టీడీపీ నుంచి ఇద్దరికి అవకాశం.. రేసులో పలువురు సీనియర్లు, పారిశ్రామికవేత్తలు**



ఏపీ రాజకీయాల్లో రాజ్యసభ ఎన్నికల వేడి మొదలైంది. కూటమిలో సీట్ల పంపకాలపై చర్చలు జరుగుతుండగా, బీజేపీ కోటాలో తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది. తమిళనాడు రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న అన్నామలైని ఏపీ నుంచి పెద్దల సభకు పంపేందుకు బీజేపీ అధిష్ఠానం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఏపీలో జూన్‌లో నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమికి ఈ నాలుగు స్థానాలను దక్కించుకునే సంఖ్యాబలం ఉంది. పొత్తులో భాగంగా చేసుకున్న ఒప్పందం ప్రకారం టీడీపీకి రెండు, జనసేన, బీజేపీలకు చెరొక స్థానం కేటాయించడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఇటీవల సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు డి.మాధవ్ మధ్య ఈ విషయంపై చర్చలు జరిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బీజేపీకి దక్కే ఒక్క స్థానాన్ని అన్నామలైకి కేటాయించాలని జాతీయ నాయకత్వం భావిస్తున్నట్లు ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న ఆయనకు, ఈ రూపంలో జాతీయ స్థాయిలో కీలక పదవి ఇవ్వాలని బీజేపీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి గతంలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజీనామా చేసినప్పుడు కూడా ఏపీ కోటాలో అన్నామలై పేరు వినిపించింది. కానీ, అప్పుడు ఏపీకే చెందిన బీజేపీ నేత పాక వెంకట సత్యనారాయణకు అవకాశం దక్కింది. దీంతో ఈసారైనా ఆయనకు అవకాశం దక్కుతుందా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు జనసేన పార్టీ నుంచి కూడా తొలిసారిగా ఒకరు పెద్దల సభలో అడుగుపెట్టనున్నారు. ఆ పార్టీ తరఫున పారిశ్రామికవేత్త లింగమనేని రమేశ్ పేరు బలంగా వినిపిస్తోంది. ఇక, టీడీపీకి కేటాయించే రెండు స్థానాల కోసం ఆశావహుల జాబితా పెద్దగానే ఉంది. ప్రస్తుత ఎంపీ సానా సతీశ్‌కు తిరిగి అవకాశం ఇస్తారా? లేక పార్టీలో ఆయనకు కీలక పదవిని ఇచ్చి ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమిస్తారా? అనే చర్చ జరుగుతోంది. ఆయనకు కాకపోతే మంత్రి లోకేశ్ సన్నిహితుడు కిలారు రాజేశ్ పేరు పరిశీలనలో ఉంది. వీరితో పాటు భారత్ బయోటెక్ ఛైర్మన్ కృష్ణ ఎల్లా, మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమా, సీనియర్ నేత వర్ల రామయ్య పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. మొత్తం మీద అన్నామలై పేరు తెరపైకి రావడంతో ఏపీ రాజ్యసభ ఎన్నికల రాజకీయం మరింత ఆసక్తికరంగా మారింది. కూటమిలోని పార్టీలు ఎవరిని ఎంపిక చేస్తాయోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# జీవన్ రెడ్డి పార్టీలో చేరగానే కేసీఆర్ పదవి ఇచ్చారు.. కానీ!: చామల కిరణ్ కుమార్ రెడ్డి

**జనరల్ సెక్రటరీ పదవికి ఏ స్థాయి ఉంటుందో చూడాలని ఎద్దేవా**

**బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో జీవన్ రెడ్డి పండుగ అయిపోయిందని వ్యాఖ్య**

**జీవన్ రెడ్డికి పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని అధిష్ఠానం భావించిందన్న ఎంపీ**



జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరగానే కేసీఆర్ జనరల్ సెక్రటరీ పదవి ఇచ్చారని, కానీ ఆ పదవి స్థాయి ఏమిటనేది ఆయనకే తెలియాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నిన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్‌లో చేరడంతో జీవన్ రెడ్డి పండుగ అయిపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని భావించిందని తెలిపారు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీలో అలిగినట్లుగా బీఆర్ఎస్ పార్టీలో అలిగితే పట్టించుకోరని విమర్శించారు. పొన్నాల లక్ష్మయ్య పీసీసీ ప్రెసిడెంట్‌గా చేసి, ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన పరిస్థితి ఎలా ఉందో చూడాలని అన్నారు. ఆయన వీడియోలు చేసుకుని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారని, రేపు జీవన్ రెడ్డి పరిస్థితి అంతే అన్నారు.

**బండి సంజయ్‌పై చామల ఆగ్రహం**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కేవలం ప్రెస్ మీట్లకే పరిమితమని చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మెట్రో ఫేజ్ 2, ట్రిపుల్ ఆర్, మూసీ ప్రక్షాళన అంశాల్లో బీజేపీ వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి జరిగిందని భావిస్తే, సీబీఐ ఆయన శాఖ పరిధిలోనే ఉందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐకి ఆదేశిస్తే 24 గంటల్లో విచారణ చేస్తామని కిషన్ రెడ్డి తొమ్మిది నెలల క్రితం చెప్పారని గుర్తు చేశారు. కానీ సీబీఐకి ఇస్తే ఇప్పటి వరకు ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు. అవసరం లేని వాటికే సీబీఐ, ఈడీలను బీజేపీ ప్రయోగిస్తోందని ఆరోపించారు.

# నక్సల్స్ ప్రభావిత ప్రాంతం దంతెవాడలో నేడు పర్యటించనున్న సచిన్

**క్రీడల ద్వారా యువతలో సామాజిక మార్పు తీసుకురావడమే లక్ష్యం**

**10 వేల మందికి పైగా ఆదివాసీ యువతను తుపాకుల బాట పట్టకుండా చేయడమే లక్ష్యం**

**పనేడాలో నూతన క్రికెట్ స్టేడియంను ప్రారంభించనున్న సచిన్**



భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నేడు ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్ ప్రభావిత ప్రాంతమైన దంతెవాడలో పర్యటించనున్నారు. ఎప్పుడూ ఫుల్ సెక్యూరిటీ మధ్య ఉండే సచిన్... ఇప్పుడు ఏకంగా నక్సల్స్ కు అడ్డా అయిన ప్రాంతంలో అడుగుపెడుతుండటం అందరినీ విస్మయానికి గురి చేస్తోంది. క్రీడల ద్వారా సామాజిక మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ఆయన ఈ అడుగు వేశారు. సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్, మాన్ దేశి ఫౌండేషన్, జిల్లా యంత్రాంగం కలిసి 'మైదాన్ కప్' అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాయి. సుమారు 50 గ్రామాల్లో క్రీడా మైదానాలను నిర్మించి, 10 వేల మందికి పైగా ఆదివాసీ యువతను తుపాకుల బాట పట్టకుండా, ఆటల బాట వైపు మళ్లించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. కార్యక్రమంలో భాగంగా, పనేడాలో నూతనంగా నిర్మించిన క్రికెట్ స్టేడియంను సచిన్ ప్రారంభించనున్నారు. 2020లో నేలపై పాకుతూ క్రికెట్ ఆడుతున్న దివ్యాంగ యువకుడు మద్దారామ్ వీడియో చూసి సచిన్ అప్పట్లోనే చలించిపోయారు. అతనికి క్రికెట్ కిట్ పంపించి ప్రోత్సహించిన సచిన్, ఇప్పుడు స్వయంగా మద్దారామ్‌ను కలిసి అతనితో క్రికెట్ ఆడనున్నారు. తన అభిమాన దైవాన్ని నేరుగా కలుస్తుండటంతో ఆ యువకుడి ఆనందానికి అవధులు లేవు. మరోవైపు, సమాజం పట్ల సచిన్ కు ఉన్న నిబద్ధతను అందరూ ప్రశంసిస్తున్నారు.

# కొడగు హోంస్టేలో అమెరికా టూరిస్ట్‌పై అత్యాచారం

**కర్ణాటక కొడగులో అమెరికా మహిళా టూరిస్ట్‌పై అత్యాచారం**

**హోంస్టే సిబ్బంది, యజమానిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**విషయం బయటకు రాకుండా బాధితురాలిని 3 రోజులు నిర్బంధించిన యజమాని**

**అమెరికా ఎంబసీ జోక్యంతో వెలుగులోకి ఘటన**



కర్ణాటకలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కొడగు జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. అమెరికాలోని వాషింగ్టన్‌కు చెందిన ఓ మహిళా టూరిస్ట్‌పై హోంస్టేలో అత్యాచారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి హోంస్టే యజమాని, అక్కడ పనిచేసే ఓ సిబ్బందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు ఝార్ఖండ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వారం రోజుల క్రితం ఈ ఘటన జరిగింది. బాధితురాలు బస చేసిన హోంస్టేలోని గదిలో సిబ్బంది ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న యజమాని, ఆమెకు సహాయం చేయకపోగా నేరాన్ని దాచిపెట్టే ప్రయత్నం చేశాడు. మూడు రోజుల పాటు బాధితురాలిని నిర్బంధించి, ఆమె ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నాడు. ఎవరికీ ఫిర్యాదు చేయవద్దని బెదిరించాడు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధితురాలు మైసూరు చేరుకుని, అమెరికా అధికారులను సంప్రదించింది. యూఎస్ ఎంబసీ ద్వారా విషయం తెలుసుకున్న కర్ణాటక పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనను కొడగు జిల్లా ఎస్పీ ధ్రువీకరించారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచామని, వారికి మే 3 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించారని ఆయన తెలిపారు. ఈ ఘటనపై విదేశాంగ శాఖ అధికారులు కూడా ఆరా తీస్తున్నట్లు సమాచారం.

# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల ఉద్యోగాలు పోతాయనేది అబద్ధం

### ఏఐ గురించి ఎన్విడియా బాస్ భరోసా!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచాన్ని మింగేస్తుందని, ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల కోడింగ్ ఉద్యోగాలను ఖతం చేస్తుందని వస్తున్న వార్తలపై టెక్ దిగ్గజం ఎన్వీడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయనే ప్రచారం పచ్చి అబద్ధమని ఆయన తేల్చి చెప్పారు. ఐటీ రంగంలో లేఆఫ్స్ భయంతో వణికిపోతున్న టెక్కీలకు ఆయన మాటలు పెద్ద ఊరటనిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మునుపటి కంటే బిజీ! చాలామంది ఏఐ వస్తే కోడింగ్ అవసరం ఉండదు అని భ్రమపడుతున్నారు. కానీ తన సొంత సంస్థ ఎన్వీడియాలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉందని హువాంగ్ వెల్లడించారు. తమ దగ్గర అత్యంత అధునాతన ఏజెంటిక్ ఏఐ సిస్టమ్స్ వాడుతున్నప్పటికీ, తమ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మునుపటి కంటే ఇప్పుడు చాలా బిజీగా ఉన్నారని ఆయన తెలిపారు. ఏఐ అనేది మనిషికి ప్రత్యామ్నాయం కాదని, అది కేవలం మనిషి పని సామర్థ్యాన్ని పెంచే ఒక పరికరం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. బోరింగ్ పనులు ఏఐకి.. క్రియేటివిటీ మనకి! సాధారణంగా రోజువారీ చేసే రొటీన్ కోడింగ్ పనులను ఏఐ వేగంగా పూర్తి చేస్తుంది. దీనివల్ల ఇంజనీర్లకు మరింత క్లిష్టమైన ప్రాజెక్టులు, కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెట్టే సమయం దొరుకుతుందని హువాంగ్ అంటున్నారు. ఏఐ ఇంజనీర్ల పనిని తగ్గించడం లేదు.. బదులుగా వారు చేయగలిగే పని పరిధిని పెంచుతోంది. ఇంజనీర్లు ఇప్పుడు మరింత వేగంగా కొత్త ఫీచర్లను విడుదల చేస్తున్నారు. ఏఐ పనులను సులభతరం చేసి డెవలపర్లను మరింత చురుగ్గా మార్చింది. భవిష్యత్తు లో నైపుణ్యాలదే రాజ్యం టెక్ ప్రపంచం లో జూనియర్ లెవల్ ఉద్యోగాలపై లేఆఫ్స్ ప్రభావం ఉంటుందని కొందరు హెచ్చరిస్తున్నప్పటికీ, హువాంగ్ సానుకూల కోణాన్ని చూపిస్తున్నా రు. భవిష్యత్తులో కేవలం కోడింగ్ రాయడమే కాకుండా.. ఏఐ సిస్టమ్స్ నిర్వహణ, సిస్టమ్ ఆర్కిటెక్చర్, క్రియేటివ్ ప్రాబ్లమ్ సాల్వింగ్ వంటి నైపుణ్యాలకు భారీ డిమాండ్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. టెక్కీలు భయపడాల్సిన పని లేదని, ఏఐతో కలిసి ప్రయాణించడం నేర్చుకుంటే కెరీర్‌లో తిరుగుండదని జెన్సన్ హువాంగ్ మాటలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుత ఐటీ రంగ పరిస్థితుల్లో నిత్యం కోడింగ్‌తో కుస్తీ పట్టే డెవలపర్లకు ఇది నిజంగా పెద్ద రిలీఫ్ అని టెక్ నిపుణులు భావిస్తున్నారు. ఏఐ అనేది ఒక విప్లవం, దానిని అందిపుచ్చుకున్న వారు మాత్రమే రాబోయే రోజుల్లో విజేతలుగా నిలుస్తారు. టెక్నాలజీ మారుతున్న కొద్దీ మనం కూడా మన నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేసుకోవడమే అసలైన




పరిష్కారం. మొత్తంగా చూస్తే.. గతంలో కంప్యూటర్లు వచ్చినప్పుడు కూడా టైపిస్టుల ఉద్యోగాలు పోతాయని భయపడ్డారు, కానీ అవి కోట్లాది కొత్త ఉద్యోగాలను సృష్టించాయి. అదేవిధంగా, ఏఐ కూడా సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ రంగంలో సరికొత్త అవకాశాలను తెచ్చిపెడుతుంది. ముఖ్యంగా 'ప్రాంప్ట్ ఇంజనీరింగ్' మరియు 'ఏఐ ఇంటిగ్రేషన్' వంటి కొత్త విభాగాల్లో లక్షలాది మందికి ఉపాధి లభించనుంది. అందుకే టెక్కీలు నిరాశ చెందకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మలచుకుంటే, ఈ ఏఐ విప్లవం వారి కెరీర్‌కు శాపం కాకుండా ఒక గొప్ప వరంగా మారుతుంది.

# బెంగళూరుకు బిగ్ షాక్

### మంగళూరుకు వెళ్లిపోతున్న ఐటీ కంపెనీలు

### భారత సిలికాన్ బీచ్‌గా కొత్త నేమ్



12 సంవత్సరాలుగా సింగపూర్‌లో పనిచేస్తున్న ఇంజనీర్ ఆదిత్య జీవితంలో ఒక కీలక మలుపు చోటు చేసుకుంది. అమెరికాకు చెందిన ప్రముఖ ఆడియో సొల్యూషన్స్ సంస్థ దీశీంవ ౖాతీశీటవంంఅశీఖశ్రీ అతనికి ఒక ప్రత్యేక బాధ్యతను అప్పగించింది. అదేంటంటే పూర్తిగా కొత్త ఉత్పత్తి శ్రేణిని మొదటి నుంచి నిర్మించడమే కాకుండా.. అమెరికా వెలుపల కంపెనీ స్థాపించే తొలి యూనిట్‌కు సరైన స్థలాన్ని ఎంపిక చేయడం. మొదట కంపెనీ సూచన ఏంటంటే బెంగళూరు. కానీ ఆదిత్యకు అక్కడి వాస్తవ పరిస్థితులు బాగా తెలుసు. తీవ్రమైన ట్రాఫిక్, పెరుగుతున్న జీవన వ్యయం, అధిక ఉద్యోగ మార్పిడులు వంటి అంశాలు దీర్ఘకాలిక పనులకు అడ్డంకిగా మారతాయని ఆయన నమ్మారు. అందుకే ఆయన ఒక భిన్నమైన ప్రతిపాదన చేశారు. కర్ణాటక తీరంలోని మంగళూరు గురించి చెప్పాడు. సాంప్రదాయంగా మంగళూరు ఆర్థిక వ్యవస్థ శుద్ధి కర్మాగారాలు, షిప్పింగ్, మత్స్యకార రంగం, వ్యవసాయం చుట్టూ తిరిగింది. కానీ ఉడిపి జిల్లా కర్కల సమీపంలో పెరిగిన ఆదిత్యకు ఈ ప్రాంతంలోని ప్రతిభ, జీవన నాణ్యత, ప్రశాంత వాతావరణం మీద పూర్తి నమ్మకం ఉంది. తక్కువ ట్రాఫిక్, శుభ్రమైన గాలి, సమతుల్య జీవితం.. ఇవన్నీ ఐటీ నిపుణులను ఆకర్షించే అంశాలుగా నమ్మాడు. నవంబర్ 2024లో లింక్డ్‌ఇన్ ద్వారా నియామక ప్రక్రియ ప్రారంభమైంది. మంగళూరు, ఉడిపి ప్రాంతానికి చెందిన కానీ ఇతర నగరాల్లో పనిచేస్తున్న నిపుణులను ప్రత్యేకంగా సంప్రదించారు. ఫలితం ఆశ్చర్యకరంగా వచ్చింది. కుటుంబానికి దగ్గరగా ఉండే అవకాశం, కొత్త ఉత్పత్తిని మొదటి నుంచీ నిర్మించే ఛాన్స్, మంచి జీతం ఇలా ఇవన్నీ వారిని ఆకర్షించాయి. బెంగళూరు ట్రాఫిక్ కష్టాలకు చెక్..ఇకపై నిమిషాల్లోనే ఆఫీసుకు.. రూ. 120 కోట్లతో బెల్లందూర్ మెట్రోస్టేషన్ రెడీ.. జనవరి 2025 నాటికి ఆదిత్య భారత్‌లో బోస్ ప్రొఫెషనల్ రెండో ఉద్యోగిని నియమించారు. అదే సంవత్సరం చివరికి బృందం 50 మందికి చేరింది. నేడు ఈ బృందం మంగళూరులోని కొట్టారా చౌక్‌లో ఉన్న ఆధునిక కార్యాలయం నుంచి అమెరికా మార్కెట్ కోసం కీలక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోంది. బోస్ ప్రొఫెషనల్ ఒక్కటే కాదు. ఇటీవలి సంవత్సరాల్లో మంగళూరు, ఉడిపి, దక్షిణ కన్నడ జిల్లాల్లో వందలాది ఐటీ కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించాయి. గత రెండు సంవత్సరాల్లో ఈ ప్రాంత ఐటీ ఆదాయం రూ.3,200 కోట్ల నుంచి దాదాపు రూ.5,000 కోట్లకు చేరుకుంది. ఇందులో సుమారు రూ.3,000 కోట్లు నిపుణుల జీతాల రూపంలో స్థానిక ఆర్థిక వ్యవస్థలోకి ప్రవహిస్తున్నాయి. 2034 నాటికి ఈ ప్రాంత ఐటీ ఆదాయాన్ని రూ.45,000 కోట్లకు చేర్చాలని, ఉద్యోగులను 50 వేల నుంచి 2 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత మూడేళ్లలోనే దాదాపు 100 మిలియన్ డాలర్ల విలువైన గ్లోబల్ కొనుగోళ్లు జరగడం ఇక్కడి టెక్నాలజీ నాణ్యతకు నిదర్శనం. తక్కువ ఆఫీస్ అద్దెలు, చౌకైన గృహాలు, సరసమైన విద్య, 15 నిమిషాల నగరం'గా పేరొందిన ప్రయాణ సౌలభ్యం.. ఇవన్నీ మంగళూరును ప్రత్యామ్నాయంగా నిలబెడుతున్నాయి. బెంగళూరులో జరిగిన తప్పులను పునరావృతం కాకుండా నియంత్రిత అభివృద్ధి జరగాలని స్థానిక వ్యవస్థాపకులు కోరుతున్నారు. ఒకప్పుడు ఉద్యోగాల కోసం బయటకు వెళ్లిన యువత ఇప్పుడు తిరిగి స్వస్థలానికి వస్తోంది. ఈ మార్పే మంగళూరు-ఉడిపి తీరాన్ని నిజమైన భారతదేశ సిలికాన్ బీచ్ గా మార్చుతోంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఐటీ ఉద్యోగం వదిలి వ్యవసాయం




### పదేళ్ల తర్వాత మాజీ ఇంజినీర్ గుండె చప్పుడు!

ఐటీ ఉద్యోగం వదిలేసి వ్యవసాయం చేస్తా అనడం ఈ మధ్య ఓ ఫ్యాషన్ అయిపోయింది. కానీ, అలా వెళ్లిన వాళ్లందరూ సక్సెస్ అయ్యారా? అంటే లేదనే చెప్పాలి. ఇదే కఠోర వాస్తవం. ఇదే కోవలో, 14 ఏళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసిన ఓ వ్యక్తి, గత 10 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నారు. ఈ పదేళ్లలో వ్యవసాయం తనకు నేర్పిన పాఠాల గురించి ఓపెన్‌గా పంచుకున్నారు. ఐటీ జాబ్ వదిలి వ్యవసాయంలోకి రావాలనుకునే వాళ్లు కొన్ని విషయాలకు కచ్చితంగా సిద్ధపడి ఉండాలని ఆయన హెచ్చరిస్తున్నారు. రెడిట్ ప్లాట్‌ఫామ్‌లో తన అనుభవాలను పంచుకున్న ఈ మాజీ ఐటీ ఉద్యోగి, 'నేను 14 ఏళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశాను. పదేళ్ల క్రితం ఆ ఉద్యోగాన్ని వదిలేసి వ్యవసాయం మొదలుపెట్టాను' అని తన పోస్టులో పేర్కొన్నారు. వ్యవసాయం మనసుకు ప్రశాంతతను ఇస్తుంది, కానీ కొన్ని వాస్తవాలను కూడా అర్థం చేసుకోవాలని ఆయన చెబుతున్నారు. వ్యవసాయం చేయడం చాలా కష్టమైన పని. శారీరకంగానే కాదు, మానసికంగా కూడా ఇది అంత సులభం కాదు. ఇందులో లాభాలు కూడా తక్కువగానే ఉంటాయి. అన్ని పనులు మీరే చేసుకుంటే లాభం కాస్త పెరగొచ్చు. కానీ చాలా సందర్భాల్లో కూలీలను పెట్టి పని చేయించాల్సి ఉంటుంది. ఐదు ఎకరాల కంటే తక్కువ భూమిలో వ్యవసాయం చేస్తే రిస్క్ తక్కువ, లాభం కూడా తక్కువే. అదే ఐదు ఎకరాలకు మించి సాగు చేస్తే రిస్క్ ఎక్కువ, లాభం కూడా ఎక్కువే. అలాగే, వ్యవసాయంలోకి అడుగుపెట్టే ముందే ఏ పంట వేయాలనే దానిపై స్పష్టత ఉండటం చాలా ముఖ్యం. వేరే దేశాల్లో జరిగే యుద్ధాల నుంచి వాతావరణ మార్పుల వరకు ప్రతీది మీ వ్యాపారంపై ప్రభావం చూపుతుంది. ఆరు నెలల పాటు మీరు డబ్బు, శ్రమ రూపంలో పెట్టుబడి పెడుతూనే ఉండాలి. కానీ, దాని ఫలితం ఎలా ఉంటుందనేది బయటి అంశాలే నిర్ణయిస్తాయి. వ్యవసాయం ప్రారంభించే ముందు నేల స్వభావం, పురుగుమందులు, పంటలకు వచ్చే తెగుళ్లు, మార్కెట్‌లో పంటకు ఉన్న డిమాండ్ వంటి రీసెర్చ్ చేయాలి. మీరు ఇప్పటికే రైతు కుటుంబం నుంచి వచ్చినవారైతే ఇది మీకు సులభం కావచ్చు. కానీ, మీ దగ్గర డబ్బు, సమయం ఉంటేనే వ్యవసాయంలోకి రండి. అంతేకాదు, కుటుంబ సభ్యుల మద్దతు కూడా చాలా అవసరం అని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన పెట్టిన ఈ పోస్ట్ చాలా మంది దృష్టిని ఆకర్షిస్తోంది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'నేను రైతు కుటుంబం నుంచే వచ్చాను, వ్యవసాయం చాలా కష్టమైన పని. ఈ విషయం తెలియక చాలా మంది ఫెయిల్ అవుతున్నారు' అని ఒకరు కామెంట్ చేశారు. మరొకరు 'ఇదే అసలైన నిజం. ఇది తెలియకుండా ఎవరూ మంచి ఉద్యోగాలను వదులుకోవద్దు' అని సలహా ఇచ్చారు. కేవలం లాభం కోసమే ఈ రంగంలోకి రావొద్దని చాలా మంది అభిప్రాయపడుతున్నారు.

# బెంగళూరు ఎండల నుంచి తప్పించుకోవడానికి యువతి క్రేజీ సొల్యూషన్!

ఒకప్పుడు చల్లని వాతావరణానికి మారుపేరైన బెంగళూరు నగరం ఇప్పుడు భానుడి భగభగలకు విలవిలలాడుతోంది. ఎండలు ఎంతలా పెరిగిపోయాయంటే, ఇంట్లో ఫ్యాన్ గాలి కూడా వేడిగానే అనిపిస్తోంది. ఈ క్రమంలో బెంగళూరుకు చెందిన ప్రియా పాల్ అనే యువతి తనదైన శైలిలో ఎండ నుంచి తప్పించుకోవడానికి చేసిన ప్రయత్నం ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఇంట్లో ఏసీ లేకపోవడం, కొత్తది కొందామంటే స్టాక్ లేకపోవడంతో ఆమె ఏకంగా పక్కింటి హోటల్‌లో గదిని బుక్ చేసుకుంది. ఏసీ కోసం వెరైటీ 'స్టేకేషన్' ప్రియా పాల్ తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో బెంగళూరులో మారుతున్న వాతావరణం గురించి తన ఆవేదనను పంచుకుంది. "ఇక ఏసీ లేకుండా ఉండటం అసాధ్యం" అంటూ ఆమె పోస్ట్ పెట్టింది. నగరంలో ఎండలు పెరగడంతో ఎయిర్ కూలర్ లేదా ఏసీ కొందామని షాపులకు వెళ్తే, ఎక్కడా స్టాక్ లేదని ఆమె తెలిపింది. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసినా డెలివరీకి ఏడు రోజులకు పైగా సమయం పడుతుండటం, రెంటల్ సర్వీసెస్ కూడా ఖాళీగా లేకపోవడంతో ఆమెకు మరో దారి కనిపించలేదు. చివరకు తన ఇంటికి దగ్గరలోనే ఉన్న ఒక హోటల్‌లో చెక్-ఇన్ అయ్యి, హాయిగా ఏసీలో రిలాక్స్ అవుతూ 'నెట్‌ఫ్లిక్స్' చూస్తూ తన ఆదివారాన్ని గడిపేసింది. నెటిజన్ల ఫన్నీ రియాక్షన్స్ ప్రియా పాల్ ఐడియా చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ఒకరు "మా ఏరియాలో కరెంటు పోయినప్పుడు నేను కూడా ఇదే చేశాను" అని కామెంట్ చేయగా.. మరొకరు "ఆఫీస్‌కు వెళ్లి ఏసీ ఎంజాయ్ చేయొచ్చుగా!" అని సరదాగా ప్రశ్నించారు. "మోడ్రన్ సమస్యలకు మోడ్రన్ పరిష్కారాలు అంటే ఇవే" అంటూ మరికొందరు ఆమె ఐడియాను సమర్థించారు. అయితే మరికొందరు బెంగళూరులో ఏసీ అనేది విలాసం కాదని, ఇప్పుడు అది ప్రాథమిక అవసరంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న బెంగళూరు వాతావరణం ఒకప్పుడు ఏసీలు, కూలర్లు అవసరం లేని నగరంగా బెంగళూరు పేరుగాంచింది. కానీ వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ, తగ్గిపోతున్న పచ్చదనం కారణంగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. ఏప్రిల్ నెలలో గరిష్ట ఉష్ణోగ్రతలు 38డిగ్రీల దాటుతుండటంతో సామాన్యులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రియా పాల్ కథ బెంగళూరు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతోంది. ఖరీదైన రెస్టారెంట్లకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేసే బదులు, అదే ఖర్చుతో ఒక రోజు హోటల్‌లో ఏసీ గాలిలో ప్రశాంతంగా గడపడం మంచి నిర్ణయమని ఆమె పేర్కొంది. మొత్తంగా బెంగళూరు వాతావరణంలో వస్తున్న ఈ మార్పులు భవిష్యత్తులో మరిన్ని సవాళ్లకు దారితీసేలా ఉన్నాయి. ప్రస్తుతం ఏసీల కొరత , విపరీతమైన డిమాండ్ కారణంగా ప్రజలు ఇలాంటి సృజనాత్మక మార్గాలను అన్వేషిస్తున్నారు. ప్రియా పాల్ వీడియో కేవలం వినోదం కోసమే కాకుండా, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ ప్రభావం మన దైనందిన జీవితాలపై ఎలా పడుతుందో ఆలోచింపజేస్తోంది.




# చమురు ధరలు పెరిగినప్పుడు

### ఆ అదనపు సొమ్ము అంతా ఎక్కడికి వెళ్తుంది



అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగినప్పుడు, అది కేవలం పెట్రోల్ బంకుకే పరిమితం కాదు. మనం కొనే ప్లాస్టిక్ వస్తువుల నుంచి తినే ఆహారం వరకు ప్రతి దానిపై ప్రభావం చూపుతుంది. 2026 ఫిబ్రవరిలో బ్యారెల్ ధర 66 డాలర్లు ఉండగా, ఏప్రిల్ నాటికి అది 101 డాలర్లకు చేరింది. ఇలా చమురు ధరలు అకస్మాత్తుగా పెరిగినప్పుడు, వినియోగదారులు చెల్లించే అదనపు సొమ్ము ఎవరికి చేరుతుంది ఈ భారీ లాభాలను ఎవరు ఎంజాయ్ చేస్తున్నారు ఎనర్జీ ఎకనామిస్టుల విశ్లేషణ ప్రకారం ఆసక్తికర విషయాలు ఇక్కడ ఉన్నాయి. ఆయిల్ కంపెనీలే ప్రధాన లబ్ధిదారులుసాధారణంగా ధరలు పెరిగినప్పుడు, ఆ అదనపు ఆదాయం నేరుగా చమురు ఉత్పత్తి చేసే సంస్థలకే వెళ్తుంది. అయితే, ఆ డబ్బును వారు ఎలా ఉపయోగిస్తారనేది ఆయా దేశాల చట్టాలు , యాజమాన్యంపై ఆధారపడి ఉంటుంది. మిడిల్ ఈస్ట్ (సౌదీ అరేబియా): ఇక్కడ చమురు బావులన్నీ ప్రభుత్వ నియంత్రణలో ఉంటాయి. ధరలు పెరిగినప్పుడు వచ్చే లాభాలు నేరుగా ప్రభుత్వ ఖజానాకు చేరుతాయి. వీటిని ప్రజా సంక్షేమం, ఇన్ఫ్రాస్ట్రక్చర్ , ఇతర పెట్టుబడుల కోసం ఉపయోగిస్తారు. అమెరికా (టెక్సాస్): అమెరికాలో చమురు కంపెనీలు ప్రైవేట్ వ్యక్తుల లేదా షేర్ హోల్డర్ల చేతుల్లో ఉంటాయి. ధరలు పెరిగినప్పుడు వచ్చే 'విండ్‌ఫాల్ గెయిన్స్' డివిడెండ్ల రూపంలో షేర్ హోల్డర్లకు లేదా కొత్త పైప్‌లైన్ల నిర్మాణానికి వెళ్తాయి. నార్వే: ఇక్కడ వచ్చే చమురు ఆదాయం ప్రపంచంలోనే అతిపెద్ద సావరిన్ వెల్త్ ఫండ్‌కు చేరుతుంది. ఇది భవిష్యత్తు తరాల కోసం దాచే నిధి. రష్యాలో పరిస్థితి భిన్నంరష్యాపై అంతర్జాతీయ ఆంక్షలు ఉన్నప్పటికీ, పెరిగిన చమురు ధరలు అక్కడి పాలకులకు , ఒలిగార్చ్‌లకు (సంపన్న వ్యాపారవేత్తలు) వరంగా మారుతున్నాయి. రష్యా చమురు పరిశ్రమ పుతిన్ సన్నిహితుల చేతుల్లో ఉంటుంది. కాబట్టి ఈ లాభాలు ప్రజల కంటే ఎక్కువగా అక్కడి మిలిటరీ అవసరాలకు , కొద్దిమంది వ్యక్తుల జేబుల్లోకే వెళ్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మనపై ప్రభావం ఏంటి ముడి చమురు కేవలం ఇంధనం మాత్రమే కాదు, అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మూలాధారం. రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసరాల ధరలు పెరుగుతాయి. ఎరువుల తయారీలో కూడా చమురు ఉత్పత్తులు వాడటం వల్ల ఆహార భద్రతపై ప్రభావం పడుతుంది. స్వల్పకాలంలో ధరల భారాన్ని మోయడం తప్ప వినియోగదారులకు మరో మార్గం లేదు. అందుకే ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు ఇప్పుడు శిలాజ ఇంధనాల పై ఆధారపడటం తగ్గించి, పునరుత్పాదక ఇంధనాల వైపు మొగ్గు చూపుతున్నాయి. మొత్తంగా చెప్పాలంటే, అంతర్జాతీయ ఉద్రిక్తతలు , యుద్ధాల వల్ల చమురు ధరలు పెరిగినప్పుడు, దాని భారం సామాన్యుడిపై పడుతుంది, కానీ లాభాలు మాత్రం ప్రభుత్వాలు, పెద్ద కంపెనీలు , పెట్టుబడిదారులకే దక్కుతాయి. ఈ అనిశ్చితి నుంచి బయటపడాలంటే ప్రత్యామ్నాయ ఇంధన వనరులను పెంచుకోవడమే ఏకైక మార్గం. మనం వాడే ప్రతి లీటరు పెట్రోల్ వెనుక ఒక గ్లోబల్ ఎకనామిక్ నెట్‌వర్క్ ఉంటుంది, ఆ నెట్‌వర్క్‌లో చివరకు గెలిచేది ఉత్పత్తిదారులే.

# ఐటీ రంగంలో లేఆఫ్స్ భయం!

### 23 ఏళ్లకే కెరీర్ సంక్షోభం ఏఐని ఎదుర్కోవడం ఎలా

ప్రస్తుతం ఐటీ రంగంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎంట్రీ లెవల్ ఉద్యోగాల్లో 13% నుండి 16% కోత పడింది. ముఖ్యంగా 22 నుండి 25 ఏళ్ల వయస్సు గల యువత ఈ మార్పుల వల్ల తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దీనినే నిపుణులు "క్వార్టర్-లైఫ్ క్రైసిస్" అని పిలుస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల బేసిక్ కోడింగ్, డీబగ్గింగ్ వంటి పనులు ఆటోమేట్ అవ్వడం, కంపెనీలు లేఆఫ్స్ ప్రకటించడం జూనియర్ ఉద్యోగుల పాలిట శాపంగా మారుతోంది. మీ కెరీర్ ఎందుకు ప్రమాదంలో ఉంది? ఆటోమేషన్: జూనియర్ డెవలపర్లు చేసే డేటా ఎంట్రీ, బేసిక్ కోడింగ్ పనులను ఏఐ అద్భుతంగా చేస్తోంది. తగ్గుతున్న అవకాశాలు: కంపెనీలు సీనియర్ రోల్స్ ఉంచుకుని, జూనియర్ల నియామకాలను తగ్గిస్తున్నాయి. అభద్రతా భావం: మీ నైపుణ్యాలు మరో రెండేళ్లలో పనికిరాకుండా పోతాయనే భయం నిరంతరం వేధిస్తోంది. పోలికల ఉచ్చు: సోషల్ మీడియాలో ఇతరుల సక్సెస్ చూసి, మనం వెనుకబడిపోయామనే ఒత్తిడి పెరుగుతోంది. ఏఐ భర్తీ చేయలేని మీ బలహీనతలు ఇవే! మీరు ఐటీలో నేర్చుకున్న నైపుణ్యాలు ఇతర రంగాల్లో చాలా విలువైనవి. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడం , క్లయింట్ మేనేజ్మెంట్ , ప్రాజెక్ట్ ప్లానింగ్ వంటివి ఏఐ అంత సులభంగా చేయలేదు. మీ ఐటీ బ్యాక్‌గ్రౌండ్‌తో మీరు రాణించగల 4 ముఖ్యమైన రంగాలు ఇవే.. ప్రొడక్ట్ మేనేజర్: ఏఐ టూల్స్ ఎలా నిర్మించాలో గైడ్ చేయడం. డేటా అనలిటిక్స్ & స్ట్రాటజీ: డేటా ఆధారంగా వ్యాపార నిర్ణయాలు తీసుకోవడం. టెక్నికల్ సేల్స్ & కన్సల్టింగ్: క్లయింట్లకు కాంప్లెక్స్ సొల్యూషన్స్ వివరించడం. కస్టమర్ సక్సెస్: మానవ సంబంధాలు, సానుభూతి అవసరమైన రోల్స్. కెరీర్




మార్చుకోవడానికి 5 సూత్రాలు ప్రస్తుత లేఆఫ్స్ కాలంలో ఉద్యోగం సాధించాలంటే కేవలం సర్టిఫికెట్లు ఉంటే సరిపోదు. మీ ప్రతిభను నిరూపించుకోవడానికి కొన్ని చిన్న ప్రాజెక్టులు (ాఅంఅవ ౖాతీశీయవవ్ఠం) చేయండి. గిట్‌హబ్ లో ఓపెన్ సోర్స్ ప్రాజెక్టులకు సహకరించండి. అప్‌వర్క్ వంటి సైట్లలో ఫ్రీలాన్స్ ప్రాజెక్టులు చేయడం ద్వారా మీ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేసుకోండి. వీటన్నింటికీ మించి, మీరు ఏఐ టూల్స్ వాడటంలో నిపుణులని నిరూపించుకోవాలి. మొత్తంగా చెప్పేదేంటంటే.. 23 ఏళ్ల వయస్సులో దిక్కుతోచని స్థితిలో ఉండటం విఫలం కావడం కాదు, అది మీ ఎదుగుదలకు సంకేతం. లింక్డ్‌ఇన్ లో భారీగా అప్లికేషన్లు పంపే బదులు, మీకు నచ్చిన రంగంలో ఉన్న వారితో మాట్లాడండి . వారి నుంచి సలహాలు పొందండి. మీ కెరీర్ క్లారిటీ రావడానికి నెలలు కాదు, ఏళ్లు పట్టవచ్చు. ఈ ప్రయాణంలో ఓపికగా ఉంటూ, ప్రతిరోజూ కొత్త నైపుణ్యాన్ని నేర్చుకోవడం ద్వారా మాత్రమే మనం ఈ ఏఐ యుగంలో నిలదొక్కుకోగలం. ఒక పర్ఫెక్ట్ ప్లాన్ కోసం ఎదురుచూడకుండా, చిన్న అడుగుతో మీ కెరీర్ మార్పును ప్రారంభించండి.




# గొప్ప మనసు చాటిన మెగాస్టార్ చిరంజీవి


20 లక్షల వైద్య సహాయం అందించి మరోసారి తనగొప్ప మనసు చాటిన మెగాస్టార్ చిరంజీవి  మెగాస్టార్ చిరంజీవి గొప్పతనం వెండి తెరపైనే కాదు నిజజీవితంలో కూడా ఎంతో ఉన్నతంగా నిలుస్తుందని మరోసారి నిరూపించారు. ఆయన దయ, సహాయస్ఫూర్తి ఆయనను రియల్ హీరోగా నిలబెడుతున్నాయి.గుండెకి సంబంధించిన అత్యవసర శస్త్రచికిత్స కోసం మేకప్ ఆర్టిస్ట్ శివనాథ్ (శివ) కు 10.5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు మెగాస్టార్. అంతేకాకుండా అపోలో ఆసుపత్రిలో వ్యక్తిగతంగా వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకుని, పూర్తి చికిత్స అందేలా చూసుకున్నారు.అదే సమయంలో తన మాజీ మేనేజర్ కె.వి. నరసయ్య కుటుంబానికి కూడా అండగా నిలిచారు మెగాస్టార్. నరసయ్య భార్యకు అవసరమైన బైపాస్ శస్త్రచికిత్స కోసం 9.5 లక్షల రూపాయలు అందించి, ఆ కుటుంబానికి అత్యవసర సమయంలో జీవనాధారంగా నిలిచారు.మొదట సినీ సంఘాల సభ్యులు సహాయం కోసం మెగాస్టార్‌ను సంప్రదించగా, ఆయన వెంటనే పూర్తి బాధ్యత తీసుకుంటూ, అన్నీ తానే చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వైద్య బిల్లులపై రాయితీని ఇప్పించడానికి చిరంజీవి స్వయంగా ఆసుపత్రి అధికారులతో మాట్లాడారు. ఫైనల్ బిల్లును కూడా స్వయంగా చెల్లించారు మెగాస్టార్.ఒక వారం వ్యవధిలోనే మొత్తం 20 లక్షల రూపాయలను వైద్య సహాయంగా అందించిన చిరంజీవి, ఎందుకు కోట్లాది అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారో మరోసారి నిరూపించారు.ఇటీవల గద్దర్ అవార్డ్స్‌లో ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో పొందిన ?10 లక్షలను పలు స్వచ్ఛంద సంస్థలకు విరాళంగా అందజేశారు మెగాస్టార్. మరో 5 లక్షలను తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్‌కు విరాళంగా అందించారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే తన నిబద్ధతను ఆయన నిరంతరం కొనసాగిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి  బిగ్ స్క్రీన్ పైనే కాదు, నిజజీవితంలో దయ, దానం, ఉదారతలో కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు చిరంజీవి.

# ‘ప్యారడైజ్’ కోసం రెండేళ్లు అంకితం.. కాయదు లోహర్ రిస్క్ సక్సెస్ అవుతుందా?

తెలుగు సినీ పరిశ్రమలో ఒకే సినిమాకు ఏళ్ల తరబడి సమయం కేటాయించడం అరుదైన విషయం. గతంలో “బాహుబలి” వంటి భారీ ప్రాజెక్ట్ కోసం అనుష్క శెట్టి తన కెరీర్‌లో ఐదు సంవత్సరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో యువ నటి కాయదు లోహర్ కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న “ప్యారడైజ్” సినిమా కోసం కాయదు లోహర్ దాదాపు రెండేళ్లుగా మరే ఇతర ప్రాజెక్ట్‌కి కమిట్ కాకుండా పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే దృష్టి పెట్టింది. ఎదుగుతున్న హీరోయిన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పెద్ద రిస్క్‌గా సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల కాయదు లోహర్ నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అలాంటి సమయంలో కొత్త అవకాశాలను పక్కన పెట్టి ఒక్క ప్రాజెక్ట్‌పైనే ఆధారపడటం ఆమె కెరీర్‌కు సవాల్‌గా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ “ప్యారడైజ్” ఆశించిన స్థాయిలో హిట్ కాకపోతే, దాని ప్రభావం ఆమె భవిష్యత్తుపై పడే అవకాశముంది. అయితే ఈ సినిమాలో కాయదు పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు మంచి స్కోప్ ఉన్నట్టుగా తెలుస్తోంది. భావోద్వేగపూరిత సన్నివేశాల్లో తన ప్రతిభను చూపించే మంచి ఛాన్స్ ఆమెకు దక్కిందని సమాచారం. ఇదే కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కి అంత సమయం కేటాయించినట్లు తెలుస్తోంది. నాని వంటి ప్రతిభావంతుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం కూడా కాయదు కెరీర్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే, కాయదు లోహర్‌కు పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పరిశ్రమలో వరుస సినిమాలు చేయడం కూడా నటీమణుల కెరీర్‌కు ముఖ్యమే. ఒకే ప్రాజెక్ట్‌పై ఎక్కువ కాలం ఆధారపడితే ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో “సైజ్ జీరో” కోసం అనుష్క తీసుకున్న రిస్క్ తర్వాత ఆమె కొంతకాలం గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాయదు లోహర్ తీసుకున్న ఈ నిర్ణయం సక్సెస్ అవుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. “ప్యారడైజ్” విడుదల తర్వాత ఆమె టాలీవుడ్‌లో టాప్ లీగ్‌లో చేరుతుందా అనే ప్రశ్నకు సమాధానం దొరకనుంది.



# మిహికా బజాజ్ ఎంట్రీపై క్లారిటీ.. రానా భార్య వెండితెరపై మెరవనుందా



టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి భార్యగా మిహికా బజాజ్ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇంటీరియర్ డిజైనర్‌గా, బిజినెస్ వుమన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మిహికా, సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటూ భారీ ఫాలోయింగ్‌ను సంపాదించింది. సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొంటూ అందరి ప్రశంసలు అందుకుంటుంది. అయితే ఇటీవల మిహికా బజాజ్ సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతుందన్న వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఓటీటీ షోల్లో పాల్గొనడం, సెలబ్రిటీలతో రెగ్యులర్‌గా కనిపించడం, వివిధ ఈవెంట్స్‌లో హాజరవ్వడం వంటి కారణాలతో ఈ రూమర్స్ మరింత ఊపందుకున్నాయి. ఇటీవల ఓ ఆర్ట్ కార్యక్రమంలో పాల్గొన్న మిహికా బజాజ్ ఈ విషయంపై స్పష్టత ఇచ్చింది. మీడియాతో మాట్లాడిన ఆమె, “నేను సినిమాల్లోకి రాను. సినిమాలపై, నటీనటులపై నాకు చాలా గౌరవం ఉంది. కానీ నటన అనేది ప్రత్యేకమైన ప్రతిభ. అది తెలిసిన వాళ్లు మాత్రమే చేయాలి” అని తెలిపింది. ఒకవేళ సినిమా రంగంలో పని చేసే అవకాశం వస్తే, నేను కెమెరా ముందు కాకుండా వెనుక పనిచేయడానికే ఇష్టపడతాను. డిజైనింగ్ రంగంలో నా ట్యాలెంట్‌ను చూపిస్తాను అంటూ తన అభిప్రాయాన్ని వెల్లడించింది.మిహికా వ్యాఖ్యలతో ఆమె సినిమాల్లో హీరోయిన్‌గా కనిపించే అవకాశం లేదని క్లారిటీ వచ్చింది. అయితే భవిష్యత్తులో ఆర్ట్ డిపార్ట్మెంట్ లేదా ప్రొడక్షన్ వంటి విభాగాల్లో పనిచేసే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రూమర్స్‌కు చెక్ పెట్టిన మిహికా బజాజ్, తన దృష్టి పూర్తిగా తన కెరీర్ మరియు వ్యాపారాలపైనే ఉందని స్పష్టం చేసింది. ఇక రానా విషయానికి వస్తే ప్రస్తుతం హీరోగా, సపోర్టింగ్ క్యారెక్టర్స్‌లో మెరుస్తున్నాడు. ఈ మధ్య రానా నుండి ఆశిందగ్గ సినిమాలు రాలేదు. మంచి హిట్ కోసం భళ్లాలదేవుడు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు.



# దుర్గమ్మ సేవలో రంభ.. రీ ఎంట్రీపై ఆసక్తికర కామెంట్స్

టాలీవుడ్ సీనియర్ హీరోయిన్ రంభ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పట్లో తన అందచందాలతో స్టార్ హీరోయిన్‌గా మెప్పించింది. తెలుగులో స్టార్ హీరోల సరసన నటించింది. సర్గం అనే మలయాళ చిత్రంతో 1991లో హీరోయిన్‌గా పరిచయమైంది. ఆ తర్వాత వెంటనే తెలుగులో ఆ ఒక్కటి అడక్కు చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, ఇంగ్లిష్, బెంగాలీ, బోజ్‌పురి ఏకంగా ఎనిమిది భాషల్లో 100కుపైగా చిత్రాల్లో నటించారు. ఇదిలా ఉంచితే తాజాగా రంభ విజయవాడ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రతి ఏడాది వస్తానని తెలిపారు. నేను విజయవాడలోనే పుట్టాను.. మా ఫ్యామిలీ అంతా ఇక్కడే ఉంటారని హీరోయిన్ రంభ తెలిపింది. చిన్నప్పటి దుర్గమ్మ గుడికి వస్తున్నానని వెల్లడించింది. సినిమాల్లో రీ ఎంట్రీ ఇస్తారా అన్న ప్రశ్నకు రంభ స్పందించింది. ఇప్పుడైతే ఎలాంటి సినిమాలను ఒప్పుకోలేదని వెల్లడించింది. కొన్ని కథలు విన్నానని.. నాకు సరిపోయే రోల్స్ రాలేదని రంభ చెప్పింది. ఆ కథల్లో ఏవీ తనకు నచ్చలేదని పేర్కొంది. కాగా.. హీరోయిన్‌గా రాణిస్తున్న సమయంలోనే ఇంద్రకుమార్ అనే లండన్‌కు చెందిన వ్యాపారవేత్తను పెళ్లి చేసుకుంది. వీరిద్దరి పెళ్లి 2010లో జరిగింది. రంభకు ముగ్గురు పిల్లలు ఉన్నారు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.